# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 Digital Edition


## గెలిచే ముందు ఒక అవతారం..

## గెలిచిన తర్వాత ఇంకో అవతారం..

**ప్రజా గొంతుక డెస్క్**

పవన్ కల్యాణ్ బరువు తగ్గడానికే దీక్ష చేస్తున్నాడని సీమన్ ఆరోపించారు. డిప్యూటీ సీఎంగా ఉండి లడ్డూపై రాజకీయాలు తగవని, తిరుపతి లడ్డూలో సనాతన ధర్మం ఉందంటే ఒప్పుకోమని అన్నారు. లడ్డుపై కార్తీ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పులేదని పేర్కొన్నారు. సినిమాలు అడ్డుకుంటారనే భయంతో కార్తీ క్షమాపణ చెప్పారని వెల్లడించారు.కాగా పవన్కల్యాణ్పు నటుడు ప్రకాశ్రజ్ సోషల్ మీడియా ద్వారా మాటల యుద్ధం కొనసాగిస్తున్నారు. గురువారం కూడా ఆయన పవన్పై తనదైన శైలీలో స్పందించారు. తాజాగా మరో ట్వీట్ చేసి హాట్ టాపిక్గా నిలుస్తున్నాడు ప్రకాశ్రాజ్. గెలిచే ముందు ఒక అవతారం.. గెలిచిన తర్వాత ఇంకో అవతారం.. ఏంటీ అవాంతరం.. ఎందుకు మనకీ అయోమయం.. ఏది నిజం..? జస్ట్ ఆస్కింగ్..? అంటూ మరో ట్వీట్ చేశాడు. తాజా కామెంట్స్ కూడా పవన్ కల్యాణ్నుద్దేశించి అంటున్నట్టు అర్తమవుతుండగా.. మరి దీనిపై పవన్ కల్యాణ్ ఎలా స్పందిస్తారనేది చూడాలి.



# కర్ణాటకలో సీబీఐకి నో ఎంట్రీ...

## సీఎం సిద్ధ రామయ్య ప్రభుత్వం కీలక నిర్ణయం

**ప్రజా గొంతుక డెస్క్**




మైసూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా)స్కాం కేసులో సీఎం సిద్దరామయ్య విచారణను ఎదుర్కొనున్న వేళ కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణను అనుమతిస్తూ గతంలో మంజూరు చేసిన నోటిఫికేషన్ను ఉపసంహరించుకుంది. ఈ మేరకు గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయించింది.కుంభకోణం కేసులో వాస్తవాలు వెలుగులోకి వచ్చేందుకు సీబీఐతో దర్యాప్తు జరపాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. సీఎంపై సీబీఐ విచారణను నిరోధించడానికే కాంగ్రెస్ సర్కార్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే సీబీఐ పక్షపాతంగా వ్యవహరించడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్కే పాటిల్ తెలిపారు. సీఎం సిద్దరామయ్య ఎదుర్కొంటున్న భూ కుంభకోణం ఆరోపణలకు, దీనికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. 'కేంద్ర దర్యాప్తు సంస్థ దుర్వినియోగానికి గురవుతోంది. పక్షపాతంతో వ్యవహరిస్తోంది. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాం' అని తెలిపారు.ముడా భూ కుంభకోణం కేసులో సీఎం సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతివ్వడాన్ని బుధవారం హైకోర్టు సమర్థించిన విషయం తెలిసిందే. ఈ అనుమతిని సవాల్ చేస్తూ సీఎం వేసిన పిటిషన్ను కొట్టివేస్తూ.. గవర్నర్ చర్యలుచట్ట ప్రకారం ఉన్నాయని తెలిపింది. కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో సీబీఐ విచారణకు ఆదేశించింది.అనంతరం ఈ కుంభకోణంలోసిద్ధరామయ్యపై విచారణజరపాలని లోకాయుక్త పోలీసులను ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుఆదేశించింది. ఆయనపై సీఆర్పీసీ సెక్షన్ 156(3) కింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది.

## తిరుపతి నీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి

**ప్రజా గొంతుక డెస్క్**

తన వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తిరుమల, తిరుపతిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇటలీ ప్రభుత్వం 741 మంది క్యాథలిక్లో వాటికన్ను దేశంగా ప్రకటించగా 34 లక్షల మంది ప్రజలు, మూడు లక్షల కోట్ల ఆస్తులున్న తిరుపతిని ఎందుకు కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించరని అన్నారు. లేకపోతే ప్రత్యేక దేశంగానైనా ప్రకటించాలని డిమాండ్ చేశారు.తిరుమల లడ్డూ వ్యవహారం డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో డీజీపీ, ఎస్పీలకు తగు ఆదేశాలు జారీ చేసి లడ్డూపై రాజకీయ ప్రచారం జరుగకుండా చర్యలు తీసుకోవాలని పిల్ వేసినట్లు ఆయన తెలిపారు. తిరుమల లడ్డూపై కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా తిరుమల, తిరుపతిలో శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కలిసి ఉండాలని, దీనిని రాజకీయం చేయవద్దని సూచిస్తూ చంద్రబాబు, పవన్కల్యాణ్కు నోటీసులు పంపించనున్నట్లు పాల్ వెల్లడించారు.



## తిరుమల కు వైయస్ జగన్

**ప్రజా గొంతుక డెస్క్**



వైఎస్సార్సీపీ నేతలతో ఆ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగనమోహన్రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నేతలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చించారు. పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు.ఈ భేటీలో సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్ నాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, అవంతి శ్రీనివాస్, కేకే రాజు పాల్గొన్నారు. కాగా, (బుధవారం) ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు సమావేశమయ్యారు. జిల్లాలకు చెందిన పార్టీ నేతలతోవైఎస్ జగన్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఈనెల 27వ తేదీ (శుక్రవారం) రాత్రికి ఆయన తిరుమల చేరుకుంటారు. మరుసటి రోజు 28వ తేదీ (శనివారం) ఉదయం ఆయన స్వామివారిని దర్శించుకుంటారు. తిరుమల పవిత్రతను, ప్రసాదం విశిష్టతను చంద్రబాబు అపవిత్రం చేసినందుకు, ఆయన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ఈ నెల 28న (శనివారం) ప్రత్యేక పూజలు చేయాలని వైఎస్సార్సీపీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

## రెడ్ బుక్ పని ప్రారంభమైంది..



**ప్రజా గొంతుక డెస్క్**

ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.మాజీ సీఎం జగన్ దేవుడి జోలికి వెళ్తే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు. మనం ఏమతానికి చెందిన వారమైనా అన్నిమతాలను గౌరవించాలి. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుంది" అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శ్రీకాకుళంలో పాఠశాల ఆకస్మిక పరిశీలన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు."తిరుమల లడ్డూ నాణ్యతాలోపంతోపాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక.. తితిదేను ప్రక్షాళన చేయాలని ఈఓకు చెప్పాం. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ రూ.250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవీ సుబ్బారెడ్డి రూ.150కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో పెట్టండి.

**ప్రజా గొంతుక డెస్క్**




ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశించింది. అక్టోబర్ 7వ తేదీలోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.వాదనపై ప్రభుత్వం స్పందించింది. దీంతో వచ్చే నెల 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదేశించింది

## శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయిస్తా..

**ప్రజా గొంతుక డెస్క్**



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు.రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న పల్లెలను గ్రామపంచాయతీలుగా మార్చి 54 కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశాం. ఆ రేషన్ దుకాణాలను స్థానికంగా ఉండే పొదుపు సంఘాలకు అప్పజెప్పాం. తద్వారా వారికి కొంత ఆదాయం వస్తదని అప్పజెప్పాం. మరి నువ్వేం చేశావు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు తానే రాజు, తానే మంత్రి అన్నట్టు.. నేనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అన్నట్టు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు అధికారులు వంతపాడుతూ ఆగమాగం అవుతున్నారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి.. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. హెచ్చరించారు.

ప్రజా గొంతుక

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

## పిటిషన్మేంజ్మెంట్,ఎంక్వయిరీ ఆఫీసర్ గా రాష్ట్ర వ్యాప్తంగా

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :సెప్టెంబర్ :26 షేక్ షాకీర్ :నల్గొండ జిల్లా



తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమీదిగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్.ఐ బి.రాంబాబుఉత్తమ ప్రతిభ కనబరిచిన యస్.ఐ రాంబాబు ను అభినందించిన జిల్లా శరత్ చంద్ర పవార్

## కొత్తపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక /, రంగా రెడ్డి బ్యూరో

కొత్తపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. నేటి సమాజంలో ఐలమ్మ గారి ఆశయాలను, పట్టుదల కృషిని సమాజంలో అందరికీ తెలియజెప్పి, బానిసత్వాన్ని నశింపజేసి, అందరూ చైతన్యవంతంగా ఉండేవిధంగా పాటుపడాలని పాల్గొన్న నాయకులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,

# మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్ దేవరకొండ జిల్లా నల్గొండ



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు

తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ- ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలి- చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలి-ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలినల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....భూస్వాములపై గర్జించిన %-%సివంగి%-%చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని గుర్తు చేశారు.ఆధిపత్య వాదం ఎక్కు పెట్టిన ఆయుధం, అన్యాయాన్ని నిలదీసిన వీరవనిత, వివక్షత పై చైతన్య పోరాడిన యోధురాలు అని ఆయన తెలిపారు.దొరతనము ఎదిరించి వీరత్వం, భూస్వాములపై గర్జించిన సివంగి అని కొనియాడారు.ఆకలికి అతి చేరువైన చాకలి కులంలో పుట్టి చీమల శతక చేతి వృత్తి దారులు అరిగొస పడుతున్న కాలంలో భూస్వాములు పటేళ్లు పట్వారీల కాళ్ల కింద నలిగిపోతున్న వర్గాల కు పోరాట మార్గం చూపిన ఆశాదీపం అని,ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలని అన్నారు.ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరాం,బిఆర్ఎస్ నాయకులు నాగవారం ప్రభాకర్ రావు,ఇలియాస్ పటేల్,బాబా, చంద్రమౌళి,జనిబాబ,ఆఫ్రోజ్,గండూరి లక్ష్మణ్,%హాఖ%. జమిర్ బాబా,జూలూరు రమేష్ గౌడ్,నజీర్,లెండల లక్ష్మీకాంత్, మహ్మద్ షదబ్,గుండాల వెంకట్, శ్రీను,తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ, ఓబీసీ మోర్చా దేవరకొండ

## పట్టణ అధ్యక్షుడు పగిళ్ల రాము ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 డివిజన్ ప్రతినిధి

సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



స్వర్గీయ చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ మాట్లాడుతూ భూమి కోసం, ఈ భుక్తి కోసం, రజాకార్ల ఆగడాలను ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక మహిళగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి యువతకు, మహిళా లోకానికి ఆదర్శమని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఆవిడ జీవితాన్ని విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని అన్నారు. ట్యాంక్ బండ్ పై ఆవిడ విగ్రహాన్ని ఆవిష్కరించి, నేటి సమాజానికి ఆవిడ పోరాట పటిమను తెలియ చేయడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, జల్లా భాస్కర్, చండీశ్వర్, రెడ్డి శంకర్, కుంభం తిరుపతి గౌడ్,పగిళ్ల సాగర్,ఈడం రవికుమార్, గంజి హరి, కద్దాలా బాలు,అర్థం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 26: ప్రజా గొంతుక ప్రతినిధి.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బీసీ సంఘం మండలాధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని రాఘవేందర్ గౌడ్, గంజి రమేష్, శేఖర్, జావీద్, రవి, గంజి చంద్రయ్య, గ్రంథాలయ ఇన్చార్జ్ పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘం కార్యాలయం లో

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 26:షేక్ షాకీర్: హాలియా




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పురపాలక సంఘం హాలియా సమావేశ మందిరం నందు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ మూడో వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాసులు ,టిపిఓ వి సోమయ్య ,మేనేజర్ అబ్దుల్ రషీద్,మరియు మున్సిపల్ సిబ్బంది మొత్తం పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే బాలికల

## పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 26: షేక్ షాకీర్: హాలియా






నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హాలియా పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించటం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవి కుమార్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గురించి మరియు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్తను వేరు చేయుట అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ హలియా ను స్వచ్ఛ హలియా గా మార్చే విషయంలో విద్యార్థులు, యువత తమ పాత్రను వంద శాతం, పోషించాలన్నారు మరియు మీ ఇళ్లలో తల్లి తండ్రులకు అవగాహన కూడా కల్పించాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ భవాని, మరియు స్కూల్ స్టాప్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సైదులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీ రజక.సంఘ

## ఆధ్వర్యంలోచాకలి ఐలమ్మ 129 జయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 26: షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీలో,తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతి ఉత్సవాలు నందికొండ మున్సిపాలిటీ రజక సంఘ ఆధ్వర్యంలో భూష రాజుల కృష్ణ, పూర శ్రీను,జంగయ్య, ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ గౌడ్, నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు

## ఘనంగా తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ జయంతి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు-చేకూరి గణేష్ మాదిగ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 26: షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా



సాయుధ పోరాట యోధురాలు బహుజనుల స్ఫూర్తి ప్రదాత మహిళల చైతన్యానికి ప్రతీక అయిన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే బహుజనులు సాధించిన మొదటి విజయం.ట్యాంక్ బంధ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, పాఠ్యపుస్తకాలలో ఆమె జీవిత చరిత్ర పెట్టాలని సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు , ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, గ్రామ మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి రజక సంఘం నాయకులు ఆనగంటి నరేష్ గుండెపురి చంద్రయ్య ఆనగంటి లింగస్వామి గుండె పూరి లింగస్వామి గుండెపురి సైదులు దూదిగాం లింగస్వామి ఏర్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని మెదక్

# ఎంపీని కోరిన అశోక్ సాదుల.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 26:**



మెదక్ జిల్లా.శివ్వంపేట మండలంలోని నవాబ్ పేట్, లచ్చిరెడ్డిగూడెం, గోమారం, చంది, ఉసిరికపల్లి, భీమ్లాతాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా వెళ్తున్న రెండు వరుసల రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నందున ఆయా గ్రామాల ప్రజలు తరచు రోడ్డు ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఇటీవలే కురుస్తున్న వర్షాలకు ఆ మట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయి చాలా ఇబ్బంది అవుతుందని, ఈ రెండు వరుసల రహదారి విస్తరణకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుండి నిధులు గత రెండు సంవత్సరాల క్రితమే విడుదలయ్యాయని, ఈ రోడ్డు పనులు ప్రారంభించి దాదాపుగా పదకొండు నెలలు కావస్తున్న రోడ్డు పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారి నివాసానికి వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అశోక్ సాదుల వినతి మేరకు రఘునందన్ రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని మాట్లాడడం జరిగింది. అలాగే వెల్దుర్తి నుండి సికింద్రాబాద్ వరకు వెళ్ళే బస్సును యధావిధిగా నడపాలని అశోక్ సాదుల వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి గారు, శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి , మాజీ సర్పంచులు పనసా రెడ్డి, ఆంజనేయ చారి , మండల ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, నాగేందర్ రెడ్డి , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల జమ్గి కే గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు దుర్గ భవాని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చాకలి గణపతి.చాకలి గంగాధర్.సంజు పాటిల్, అంబాజీ,గుడల అశన్న, గంగన్న,సంజు రెడ్డి, ఉత్తమ రావు,నుల్ల సాయన్న, కొటగిరి కిషన్, తుకారాం, బీమ్ రావ్, సర్పంచ్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి

# నివాళులర్పించిన దేవరకొండ

# ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద "వీరనారి చాకలి ఐలమ్మ" విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యే రజక సంఘం వారు శాలువాతో సత్కరించారు.గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు.మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోఠీలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,వైస్ చైర్మన్ రాహత్ అలీ,మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ రుక్మా రెడ్డి, నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,సిరాందాస్ కృష్ణయ్య,కౌన్సిలర్లు పున్నబోయిన సైదులు,శ్రీను, రైస్, పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, అశోక్ గౌడ్,ముక్కురోజు రాజు, సాయి రాథోడ్,దుబ్బ చరణ్,మాజి సర్పంచ్ తుల్చ నాయక్,మాజి ఉప సర్పంచ్ మహేందర్,భరత్, వై ఎస్ అరుణాకర్, రజక సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించాలి



**బొలుగుల నరసింహా వలిగొండ**
**సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొలుగుల నరసింహా అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మా తాత ముత్తాతల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నామని అన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ నాకు మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన హిందూ సంఘాల నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి**




సంగారెడ్డి జిల్లా కంగ్టీ మండల తహసీల్దార్ కి తడకల్ గ్రామ హిందూ సంఘాల నాయకులు హిందూ దేవాలయాలపై ప్రభుత్వం ఎండోన్మెంట్ వ్యవస్థను రద్దు చేసి దేవాదాయ శాఖ ను హిందూ సనాతన ధర్మ పరిరక్షణను కాపాడుతున్న సనాతన ధర్మ కర్తలకు అప్పజెపాలని హిందూ సంఘాల నాయకులు కంగ్టి మండల తహసీల్దార్ విష్ణు సాగర్ కి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు గుర్రపు సత్య నారాయణ,కాపార్తి ఆంజనేయులు ,రమేష్ గౌడ్,సురేష్ గౌడ్ , గడ్డపు మనోహర్ ,కోటగిరి మనోహర్,కమ్మరి నరేందర్ ,కమ్మరి ప్రమోద్ ,బిరదర్ విఠల్ ,గోవర్దన్ రెడ్డి , మడ రమేష్ ,బంజ సురేష్ ,రెడ్డి మహేష్ , సాయగౌడ్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 26:షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని నాగార్జునసాగర్ విజయపురి నార్త్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంపత్ గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సంపత్ గౌడ్ మాట్లాడుతూఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికి ఆదర్శం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు ఐలమ్మ. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి. ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ. ఇవ్వాళ ఆమె జయంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరించుకోవటం గొప్ప అవకాశం అని ఎస్సై సంపత్ గౌడ్ పేర్కొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా

## నూతన కార్యవర్గానికి సన్మానం

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



పి ఆర్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ , గౌరవ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా దోమ అమర్నాథ్ పి ఆర్ టి యు టి ఎస్ దోమ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆర్. కేశవులు మాట్లాడుతూ అందరూ ఉపాధ్యాయులతో కలిసిపోయి నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసే జిల్లా రథసారతులు మరోసారి ఎన్నికవ్వడం శుభపరిణామం అని గుర్తుచేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సింగ్, రాష్ట్ర బాధ్యులు లల్యానాయక్, గోపాల్, కృష్ణయ్య జిల్లా, మండల బాధ్యులు వేణుగోపాల్,ఎల్లారెడ్డి, వెంకట్ చారి,భీమ్యా నాయక్, సతీష్ కుమార్,వెంకట్ రాములు,నైముద్దీన్,వెంకట్ రెడ్డి, బాలు,సత్యనారాయణ, చైతన్య,శాంత్ కుమార్, ఎల్లప్ప,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోండి ఏవో మాధవరెడ్డి.

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**



మండల పరిధిలో భూమి కలిగి ఉండి రేషన్ కార్డు లేని కారణంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాల్సిన రైతులు ఇంకా రెండు వందల డెబ్బై రెండు మంది ఉన్నారని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు వారంతా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాలన్నారు వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న రైతులు పట్ట పాసు బుక్కు భార్యాభర్తల ఆధార్ కార్డులు జిరాక్సతో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు అంతకుముందు మండల కేంద్రం గుర్రంపోడు తో పాటు ములకలపల్లి గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెగులు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు ఏవో మాధవరెడ్డి వెంట ఏ ఈ ఓ జితేందర్ గౌడ్ ఉన్నారు

# బూడిద. రవి కుటుంబానికిబ్యాంక్

## కాలనీవాసుల ఆర్థిక సహాయం

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)**



ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని బ్యాంక్ కాలనీలో బూడిద రవి గౌడ్ యువకుడు ఇటీవల మరణించడం జరిగింది. అతని కుటుంబానికి తోటి కాలనీవాసులు అందరూ కలిసి 46వేల 500 రూపాయల ఆర్థిక సాయం అందజేసి అతని కుటుంబానికి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు .ఆర్థిక సాయం అందజేసిన కాలనీవాసులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బొబ్బల అంజి రెడ్డి గుండె గాని ఐలయ్య పంజాల రామకృష్ణ గుండె గాని సత్తయ్య కొల్లోజు సంతోష్ జక్క శివారెడ్డి,పోతగాని మల్లేష్, మొలుగూరి కరుణాకర్ ,కట్టెకొల శిమ్మయ్య,ఎలగందుల మహేష్, నర్సింహ, ఋషి,కిరణ్,క్రాంతి,నరేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# కుమారుని పేరిట అన్నదానం నిర్వహించిన డాక్టర్ బి

## ఎల్ నారాయణ స్వాతి దంపతులు

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)**



కుమారుడి జ్ఞాపకాలు చెరిగిపోవద్దని తలచిన కుటుంబ సభ్యులు ప్రతి ఏటా కుమారుని పేరట సేవా కార్యక్రమాలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.ఎల్ నారాయణ, స్వాతి దంపతులు వారి కుమారుడు స్వర్గీయ బొడిగె సాయి కిరణ్ జ్ఞాపకార్థం వేములకొండ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు తమ మధ్య లేనప్పటికీ ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉండాలని ఉద్దేశంతో ఆయన పేరిట సేవా కార్యక్రమాలు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కమల్ హాసన్ ను కాదని చిరంజీవితో

## హిట్ సినిమా తీసిన తమిళ దర్శకుడు,

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



ఏ సినిమానో తెలుసా..? కమల్ హాసన్ చేయాల్సిన సూపర్ హిట్ మూవీ చిరంజీవి చేసిన సందర్భం ఒకటి ఉంది. అది కూడా ఓ తమిళ దర్శకుడితో.. ఇంతకీ ఆ హిట్ సినిమా ఏంటి..? ఎవరా దర్శకుడు..? కొన్ని కొన్ని సినిమాలు ఒక హీరో చేయాల్సినవి.. మరో హీరో చేసి సూపర్ సక్సెస్ సాధించిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందులో కొన్ని సినిమాల గురించి మనం గతంలో కూడా చెప్పుకున్నాం. ఇక లోక నాయకుడు కమల్ హాసన్ చేయాల్సిన సినిమాను చిరంజీవి చేసి.. హిట్ కోట్టాడని మీకు తెలుసా..? మెగాస్టార్ చిరంజీవి తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. డిజాస్టర్ సినిమాలు కూడా చేశారు. తనదైన నటనతో కోట్లాది అభిమానులను సంపాధించుకున్న చిరు... టాలీవుడ్ లో మెగాస్టార్ స్థాయికి ఎదిగారు. ఆయన్ను మించిన స్థాయికి ఎవరు రాలేకపోయారు అనేది అందరికి తెలిసిన సత్యం. ఇక కోలీవుడ్ లో కమల్ హాసన్ కూడా అంతే.. ప్రయోగాలు పెట్టింది పేరుగా నిలిచారు కమల్. ఇండియన్ సినిమాలో ఎక్స్ పెర్మెంట్స్ స్టార్ట్ చేసింది కమల్ హాసన్. అందులో సక్సెస్ అయ్యింది కూడా ఆయనే. దశావతారం లాంటి అద్భుతాలను ఆయన మాత్రమే సాధించగలిగారు. ఇక చిరు కమల్ వయస్సులో పెద్దగా తేడా లేదు. కాని ఇద్దరు మంచి మిత్రులు.. సినిమాల విషయంలో కూడా వీరి స్నేహం అంతే కొనసాగింది. అంతే కాదు కమల్ హాసన్ చేయాల్సిన ఓ సినిమాను చిరంజీవి హీరోగా చేసి... అద్భుత విజయం సాధించిన సందర్భం ఉంది. అది కూడా తమిళ దర్శకుడితో. ఇంతకీ ఆసినిమా ఏదో కాదు ఆరాధన. ఆ దర్శకుడు కూడా అందరికి తెలిసిన అతనే.. భారతీరాజా. ఇక విషయానికి వస్తే.. తమిళంలో భారతీరాజా కట్టప్ప సత్యరాజ్ ను హీరోగా పెట్టి.. కవితోర కవితైగల్ అనే సినిమాను తెరకెక్కించారు.

### అన్ని రకాల వరి (వడ్లకు) ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇవ్వాలి

## సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)**




ఆత్మకూరు మండల పరిధిలో . రాఘవపురం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ మొదటి మహాసభ కురేళ్ళ. యదయ్యా అధ్యక్షతన జరగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వేముల .భిక్షం పాల్గొని మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మూసీ నీళ్లతో కేవలం దొడ్డోడ్లు మాత్రమే పండుతాయని, ఒక్క శాతం కూడా సన్న రకం (వరి ధాన్యము) వడ్లు ఈ ప్రాంతంలో పండవని మరి ప్రభుత్వమేమో కేవలం సన్న రకం వరి ధాన్యానికి మాత్రమే బోనస్సు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని దీనితో ఆత్మకూరు ప్రాంత రైతాంగంతో పాటు మూసీ ప్రాంత రైతులంతా నష్టపోతారని వేముల. భిక్షం ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము మాదిరిగానే ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను రైతాంగాన్ని మోసం చేయడానికి హామీలు అమలు చేయకుండా ఉండడానికి ఏదో ఒక కుంటి సాకు ముందుకు తెస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద పంట సహాయం అందిస్తే ఈ ప్రభుత్వము ఎవరికి ఇవ్వాలి ఎన్ని ఎకరాల దాకా ఇవ్వాలి అనే విధివిధానాలను రూపొందిస్తామని చెప్పడం ఇంకా ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అందరికీ బ్యాంకు రుణమాఫీ వర్తింపజేయాలని,పంట సహాయం అందించాలని, వరి కోత దశకు వచ్చినది కాబట్టి ధాన్యాన్ని కొనుగోలు కోసం ఇప్పటినుండే మార్కెట్లను సిద్ధం చేయాలని వేముల భిక్షం సూచించారు. ఇంకా ఈ మహాసభలో రేసు యది రెడ్డి , తుమ్మాలగూడెం నరసయ్య , కూరెళ్ల యదయ్య,ఐలయ్య,కురేళ్ల కశామ్మా,రేసు భారతమ్మ ,ఎండీ నశిద్, యు. శ్రీనివాస్, నూతన కార్యదర్శ గా రేసు. యాది రెడ్డిని ఎన్నుకున్నారు...

# రేప్ కేసుపై నోరు విప్పిన యూట్యూబర్ హర్షసాయి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



డబ్బు కోసమే తప్పుడు ఆరోపణలు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు.నా గురించి మీకు తెలుసు.. త్వరలోనే నిజానిజాలు బయటకు వస్తాయి అని పేర్కొన్నాడు. తనపై వచ్చిన ఆరోపణలకు తన అడ్వకేట్ సమాధానం చెబుతారని వెల్లడించాడు. మరోవైపు పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసుల గాలింపు చేపట్టారు. హర్షసాయి కుటుంబ సభ్యులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిసింది. హర్షసాయితో పాటు అతని ఫ్యామిలీ మెంబర్స్ ఫోన్లు స్విచ్చాఫ్ చేశారు. హర్షసాయి నుంచి ప్రాణహాని ఉందని బాధితురాలు చెబుతున్నారు.కాగా బాధితురాలి ఫిర్యాదులో కీలక అంశాలు వెలుగుచూశాయి.'మెగా' సినిమా కాపీ రైట్స్ కోసం హర్ష పట్టుబడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.సినిమాకు బాధితురాలు నిర్మాతగా వ్యవహరించింది. మత్తుమందు ఇచ్చి తనపై అఘాయిత్యానికి పాల్పడినట్టు.ఫిర్యాదులో రాసుకొచ్చింది.ఆ సమయంలో వీడియోలు తీసి. కాపీరైట్స్ ఇవ్వకపోతే వీడియోలు వైరల్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్లో తెలిపింది.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)**



ఆత్మకూరు మండల కేంద్రంలోతెలంగాణ వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు శ్రీ చిట్యాల (చాకలి) ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా ఆదర్శ రజక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షులు ఎలిమినేటి. మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ జన్నాయికోడే .నగేష్, యాస .లక్ష్మారెడ్డి ,బీసు .చందర్ గౌడ్, అఖిలపక్ష నాయకులు ,గజరాజు .కాశీనాథ్, పోతగాని .మల్లేష్, కోరే .వెంకన్న, నల్ల. చంద్ర స్వామి ,మాజీ అధ్యక్షులు ఎలిమినేటి .బుచ్చయ్య ,ఎలిమినేటి. నరసింహ, వెల్మకన్నే. సత్యనారాయణ, పాలకమండలి అంబోజు. శ్రీనివాస్, ఎలిమినేటి. ఎలేందర్, ఎలిమినేటి. నగేష్ , వెల్మకన్నే .స్వామి ,ఎలిమినేటి. సత్తయ్య, పోతుగంటి. ఉప్పలయ్య, బాసాని .శంకర్, వెల్మకన్నె .ప్రశాంత్, ఎలిమినేటి. రామస్వామి, ఎలిమినేటి. ముత్తయ్య ,ఎలిమినేటి .కనకయ్య, ఎలిమినేటి. వెంకటేష్ ,ఎలిమినేటి. సత్తయ్య, ఎలిమినేటి. పుల్లయ్య, ఎలిమినేటి. రవి వెల్మకన్నె .మత్స్యగిరి , పైళ్ల. రాములు ,ఎలిమినేటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



**నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

సాయుధ పోరాట నిప్పుకణిక, దొరల పాలిట సింహాస్వప్నం బహుజన ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీకవీరనారి చాకలి ఐలమ్మ జయంతి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, కామిశెట్టి భాస్కర్, మున్సిపల్ టిఎంసి కవిత తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలోభాగంగాఆర్పీలతో ప్రతిజ్ఞ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఈ రోజు పట్టణం నందలి మహిళా ఆర్పిలకు వారు చేసే ముఖ్యమైన కర్తవ్యాన్ని చెత్త పరిసర ప్రాంతాల్లో వేయకుండా స్వచ్ఛ ఆటోకు మాత్రమే వేసేటట్లు మీరు వార్డుల్లో మహిళా సంఘాలకు తెలియపరచాలని మరియు చుట్టుపక్కల ప్రదేశాలు గృహ నివాసాలు శుభ్రంగా ఉండేటట్లు మహిళలకు తెలియచెప్పి రోగాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని ,మీతో పాటు మరొక 100 మందికి ఈ ప్రతిజ్ఞ చేయించాలని సంఘ అధ్యక్షులకు,ఆర్పిలకు లిచైర్మన్ వెన్ రెడ్డి రాజు దిశా నిర్దేశం చేశారు. మరియు వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి ఈ ప్రతిజ్ఞకు 100కు 100% కట్టుబడి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్, సుల్తాన్ రాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, డాక్టర్ సుమన్ కళ్యాణ్ గారు, మున్సిపల్ అధికారులు ఆర్పీలు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు




**ప్రజా గొంతుక న్యూస్/ మంథని/ సెప్టెంబర్ 26**

మంథని పట్టణంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని క్యాంప్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూభారతదేశానికి పర పీడన పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరు సాగుతున్న రోజులు ఓవైపు నిజం నవాబు పాలనలో బాధలు భరించలేక నిజాం రజాకార్లను తుదముట్టించేందుకు మహోజ్వల వీర తెలంగాణ విప్లవ సాయిధ పోరాటం మరోవైపు భారతమాత విముక్తి కోసం యావత్ దేశం తెలంగాణ విముక్తి కోసం తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం ఒకే కోవకు చెందివని భారతమాత విముక్తి పోరాటంలో ఎందరో త్యాగధనులు,పురుషులు,స్త్రీలు,పసిపిల్లలు అమరత్వం పొందితే నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు వీరోచిత పోరాటం చేసిన పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు స్త్రీ పురుష భేదం లేకుండా నేలకొరిగిన అమరులున్నారు.ఆనాడు జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతో భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చింది తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం కల్పించి సాయుధ పోరాటాన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్నికణం చాకలి ఐలమ్మ స్త్రీ జాతికి ఆదర్శనీయం ఆమె జీవితం మహిళా లోకానికి మార్గదర్శకం ఆమె పోరాట స్ఫూర్తి, దేశ్ ముఖ్ ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్స్. మండల సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భావి తరాలకు ఆదర్శం వీరనారి ఐలమ్మ

**/తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించరు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ జగన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలక రాజు లక్ష్మయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ.ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికింది.ఎందరికో ప్రేరణగా స్ఫూర్తిగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసింది. నీ బాంచన్ కాలు మొక్కుతా అనే బలహీనుల చేత బందూకులు పట్టించిన తల్లి ఐలమ్మ అని అన్నారు.నేటి సమాజం ఆమె స్ఫూర్తితో పనిచేయాలని రావాల్సిన హక్కులకై ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలోరజక సంఘ జిల్లా నాయకులు ఉప్పల ఆంజనేయులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఏపూరి వెంకటేష్, గ్రామ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, కుమ్మర కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, వివేకానంద మాజీ అధ్యక్షులు రసాల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు రహీం షరీఫ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్ పెల్లి శివాజీ,కాంగ్రెస్ నాయకులు అందె యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు చిలివేరు బుగ్గ రాములు,బిజెపి నాయకులు గోల్లూరి యాదగిరి,పాశం కృష్ణ, ఏర్పుల సుదర్శన్,ఎస్టీ సెల్ నాయకులు రమేష్ నాయక్, పాలకూర సతీష్,చంద్రకాంత్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆఫీసులో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి .ఎంపీ ఓ. కేదార్నాథ్. అధికారులు.కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తొలి భూ పోరాటానికి నాందిపలికినవీరనారి చాకలి ఐలమ్మ

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 26/09**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో గురువారం వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తొలి పోరాటానికి నాంది పలికిన వీర నారి చాకలి ఐలమ్మ అని తెలంగాణ రైతాంగ భూపొరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని గడిల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన మహిళ చాకలి ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక అని మహిళా చైతన్యానికి ఆమె ఆదర్శమని కొనియాడారు నేటి యువత ఆదర్శంగా తీసుకొని అవినీతి న్యాయాలపై పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, ఆరేపల్లి వరదరాజు,రాజేందర్, మార్కండేయ, బాసని రవి, వెంకటరమణ, తిరుపతి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యాధికారిగా బి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



హుజురాబాద్ మండల విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాధికారిగా ఆదనపు బాధ్యతలను ఎం ఎన్ ఓ మరియు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా సింగపూర్ జెడ్ పి హెచ్ స్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భూపతి శ్రీనివాస్ ని ప్రభుత్వము నియమించగా ఆయన గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో గల ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయనను కలసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజి.ప.ఉ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్, జి.ప.ఉ. పాఠశాల రాంపూర్ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, జి.ప.ఉ. పాఠశాల కందుగుల ప్రధానోపాధ్యాయులు ఎస్. మహేందర్ రెడ్డి, జి.ప.ఉ.పాఠశాల బాయ్స్ హుజురాబాద్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, జి.ప.ఉ. పాఠశాల గర్ల్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల, పిడి సొల్లు సారయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజురాబాద్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన బీజేపీ

## పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ / మంథని/ సెప్టెంబర్ 26**



మంథని నియోజకవర్గం మంథని రాంరెడ్డి కాంప్లెక్స్ లో బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు సేవ పక్ష కార్యక్రమం లో భాగంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మరియు మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా రేనే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, మహనీయుల ఆశయాలను బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ కొనసాగిస్తుందని, పేద ప్రజలకి ఆరోగ్య సేవ లు అందించాలనే సంకల్పం తో ఇలాంటి సేవ కార్యక్రమలు చేస్తున్నామని ఈ క్యాంప్ లో ఆర్థో, మరియు జనరల్ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వెల్లడించారు ఈకార్యక్రమంలో లో బీజేపీ నాయకులు, రెనె హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట 26/09**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కనపర్తి గ్రామానికి చెందిన బొమ్మ కంటి ఊహ బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం వివరాల్లోకి వెళితే నడికొండ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల ఊహ కు గట్ల కనపర్తి గ్రామానికి చెందిన బొమ్మ కంటి సురేష్ తో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు పాప ఒక బాబు ఉన్నారు గ్రామంలో ఊహ గత కొంతకాలంగా న్యూరో వ్యాధి సమస్యతో బాధపడుతున్నది ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం 12 గంటలకు తన అత్త మామ పని నిమిత్తం శాయంపేటకు వెళ్లి 3:30 కి వచ్చి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడితూ కనిపించింది తన తల్లి మేకల ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల భారి ర్యాలీ.

**ప్రజా గొంతుక న్యూస్/**
**జమ్మికుంట టౌన్**




జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం ) ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్.ఓదేల కుమార్ అధ్యక్షతన స్వచ్ఛతా హసేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ నియంత్రణ పై భారీ ర్యాలీని నిర్వహించారు. కళాశాల నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ ను నిషేదిస్తాం పర్యవరాన్ని కాపాడు కుందాం అంటు ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తారు. చేశారు. రైల్వేస్టేషన్ సమీపంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ బాటల్లనూ చేత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాపక్, ఎస్. ఓదేలు కుమార్ మాట్లాడుతూ నిత్య జీవితం లో భాగంగా మారిన ప్లాస్టిక్ ను ఆరికట్టాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులను ఆరికట్టాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. పర్యావరణానికి ప్రమాదకరంగా ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనం గడుపుదామని సూచించారు. ఈ కార్యక్రమం. లో కళాశాల ఆకాడమిక్ కోర్డినేటర్. డాక్టర్. రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగాం. అపీసర్లు డాక్టర్. ఈ. రవి, ఎల్. రవీందర్ అధ్యాపకులు డాక్టర్. రాజ్ కుమార్ ,ఉమా కిరణ్,వి. కిరణ్ కుమార్, డాక్టర్ రవి ప్రకాశ్, డాక్టర్ శ్రీనివాస్, అరుణ్ రాజ్, శ్రీనివాస్, సాయి, శ్రీకాంత్, ఏ వి ఎస్ ఎస్ వలంటీర్లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డి యు ఎస్ యు ఎలక్షన్ లో ఎన్, ఎస్,యు,ఐ జెండా ఎగరడం తధ్యం

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా నాయకులు అనంతరం మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఢిల్లీలో జరుగుతున్న డి యూ ఎస్ యు ( ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్) ఎలక్షన్స్ కొరకు దాదాపుగా పది రోజుల నుండి భారతదేశానికి రాజధాని అయిన ఢిల్లీ లో ఢిల్లీ యూనివర్సిటీ ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ జెండా ఎగరవేయడానికి ఇంకా తెలంగాణ రాష్ట్రం నుండి మరియు కరీంనగర్ జిల్లా నుండి ఢిల్లీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు విద్యార్థిని విద్యార్థులను కలిసి ఎన్ ఎస్ యు ఐ మేనిఫెస్టో గురించి వివరిస్తూ వాటి అంశాలైన అందరికీ అందుబాటులో విద్య, విద్వేషపూరితమైన వాటిని రెచ్చగొట్టే విభజన శక్తుల నుండి క్యాంపస్ ని కాపాడడం,స్త్రీలకు ఆరోగ్యం మరియు శ్రేయస్సును పెంపొందించడానికి ఒక సెమిస్టర్ కు 12 రోజుల ఋతుస్రావం సెలవును ప్రవేశపెట్టడం, ఆడ మగ తారతమ్యం లేకుండా మెంటల్ హెల్త్ చెకప్ లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మరిన్ని స్కాలర్షిప్ అవకాశాలను అందించడం మరియు ఓబీసీ విద్యార్థులు వారి విద్యకు మద్దతుగా ఉండటం,అన్ని క్యాంపస్లకు షటిల్ బస్సు సేవలను అందుబాటులోకి తెచ్చి, మెట్రో స్టేషన్లకు అందుబాటులో ఉండేలా చేయడం,హాస్టల్ కేటాయింపు ప్రక్రియ సమయంలో ఓబీసీ రిజర్వేషన్లు సమర్థించబడటం ద్వార న్యాయమైన హాస్టల్ కేటాయింపు చేయించడం, ఫిర్యాదుల పరిష్కారం కోసం సెల్ క్యాంపస్ను ఏర్పాటు చేయడం ద్వారా హింస రహిత క్యాంపస్ నీ సృష్టించడం, విద్యార్థులకు ఉచిత మెట్రో పాస్లు అందించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గించడం, విద్యార్థుల కోసం అన్ని క్యాంపస్లలోని లైబ్రరీలకు ఎల్లవేళలా యాక్సెస్ ఉండేలా చూసుకోవడం,విద్యార్థుల సౌకర్యార్థం రైల్వే రిజర్వేషన్ గణనలను ఏర్పాటు చేయడం, జాతీయ ప్లేస్మెంట్ సెల్లు ఏర్పాటు చేయడం,ఉచితంగా వైఫై ని ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన అభ్యాస పరిశోధనకు ఉపయోగ కోసం ప్రయత్నించడం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి క్యాంపస్ మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేయటం మన తెలుగువారికి కావలసిన వంటకాలతో కూడిన మెస్ మరియు అన్ని రాష్ట్రాల వారికే కావాల్సిన తెలంగాణ భవన్ లాంటి భోజన వసతి కలిగిన మెస్ లను ఏర్పాటు చేయడం,మన ఢిల్లీ యూనివర్సిటీ కి సంబంధించిన ఫండ్స్ ని పారదర్శకంగా వాడుకోవడం గురించి న విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి దృష్టికి తెలియజేయడం, యువ ప్రతిభను, ఉత్సాహపూరితమైన పోటీల పోటీలు ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా చురుకైన భాగస్వామ్యాన్ని ప్రతి సంవత్సరం నేషనల్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఫెస్టివల్ను నిర్వహించడం వంటి వాటి గురించి ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేస్తూ ఎన్ ఎస్ యు ఐ నుండి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రొనల్ ఖాత్రి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న యశ్ నందల్ కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న మహిళ నమ్రత జెఫ్ సంయుక్త కార్యదర్శిగా పోటీ చేస్తున్న లోకేష్ చౌదరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారా ఎన్ ఎస్ యు ఐ జెండా ని ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎగురవేయాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు సమీర్,ఫహద్, రాజేష్,అరవింద్,అవినాష్, అజయ్,అశోక్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్**
**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొన్న తెలంగాణ మహిళల వీర త్వన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు సాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం ఒంటరిగా పోరాటం చేసి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది.చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి.మహిళా చాకలి ఐలమ్మ స్ఫూర్తి తీసుకొని తన ఆశయాలను కోసాగిస్తామని ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు వరంగంటి సదానందం బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ పల్లపు రవి, రజక సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము, . బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి,తుడి రవిచంద్ర రెడ్డి, కార్యదర్శి పూసల శ్రీనివాస్, ఎల్కాపెల్లి శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు కామారెడ్డి లో బీసీ సంక్షేమ సంఘం

## ఆధ్వర్యంలో.చాకలి ఐలమ్మ 129.వ జయంతి వేడుకలు.

**కామారెడ్డి**
**ప్రజాగొంతుక.**
**ప్రతినిధి.(కరుణాకర్ ).**
**సెప్టెంబర్ 26.24.**



బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 27 సెప్టెంబర్ 2024 రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు శ్రీమతి చాకలి ఐలమ్మ గారి 129 వ జయంతి వేడుకల సందర్భంగా కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందుగల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నాము ఇట్టి కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ భూమి కోసం గుత్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత కీర్తిశేషులు శ్రీమతి చాకలి ఐలమ్మ అన్నారు ఆమె రెండు ఎకరాల పొలమును కౌలుకు తీసుకొని పొలం పండిస్తే అట్టి కౌలు డబ్బులు కట్టడానికై హైదరాబాద్ కు వెళితే నైజాం దొర ఆమెను బంధించడానికి బట్టలను పంపించెను అప్పుడు ఆమె వారిపై పోరాటం చేసి నైజాం దొరలపై దండుతడానికై బహుజనులను రజకులను కొంతమంది సైనికులు తయారు చేసుకుని నైజాం దొరపై కొడవలితో దండెను అప్పుడు ఆ నైజం రాజు భయపడి పారిపోయాను అప్పుడు పంట పొలాలను సాగుబడి చేసుకొని బీదలైనటువంటి వారికి వరి ధాన్యాన్ని అందరికీ సమానంగా పంచివేశీన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని ఆమెను ఆదర్శంగా తీసుకొని బహుజనుల అందరూ ముందుకు వెళ్లి రాజ్యాధికారం కోసం మనమందరం కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత జిల్లా ఉపాధ్యక్షులు హాజీ అబ్దుల్ అజీజ్ అల్వాల గోపాల్ మడిపెద్ది వెంకటి ఎన్ నారాయణరావు ఎం మహనాచారి కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జే నరసయ్య అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తల గంగారం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య రజక సంఘం జిల్లా మరియు పట్టణ అధ్యక్షులు అంగడి బాబా బహుజన సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు.

తెలంగాణ మహిళ వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు ఐలమ్మ. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణకోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన పోరులో పాల్గొని తెలంగాణ మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక -శ్రీనివాస్ అన్నారు. హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద 129 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గందె రాధిక మాట్లాడుతూ నాటి దొరల గడీలకు దీటుగా ఆమె పోరాడింది అన్నారు. నేటి మహిళలు వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఐలమ్మ దేశవ్యాప్తంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల- శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కొలిపాక శంకర్,నల్ల బాలరాజు, వెంకటేశ్వర్లు, వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం,సదానందం, వెంకటస్వామి,కొలిపాక మహేష్, నల్ల సుమన్, పంజాల శ్రీధర్ గౌడ్, నల్ల రాజు, సుంకరి రాజమౌళి,కొల్లిపాక శ్రీనివాస్, సందీప్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు... సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :







ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంలో సీసీ కెమెరాల సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి కి అదేవిధంగా స్థానిక ఎస్సై జి.అశోక్ రెడ్డి కి ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ లను శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా ఆలయంలో పెట్టిన సీసీ కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ముదిరాజ్ సంఘం ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దర్శనం చేసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ,, ఆలయాల పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని అన్నారు అదేవిధంగా ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మంచి ఆలోచనతో సంఘ సభ్యులు ఆలయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సుదినమని అన్నారు సీసీ కెమెరాల వల్ల గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయని ఏదైనా ఆస్తి విధ్వంసం మరియు ఆస్తి నష్టం చర్యలు నిర్వహించడానికి దోహదం చేస్తాయని తమ చర్యలు రికార్డు అవుతాయని తెలిసి విధ్వంసం కార్లు ప్రభుత్వం లేదా ప్రైవేట్ ఆస్తులను పాడు చేసే అవకాశం ఉందని. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పరిశ్రమిక సంఘం డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాయిళ్ల రాజేశం ముదిరాజ్. పిట్టల సదయ్య ముదిరాజ్ బండి కుమార్ ముదిరాజ్ పిట్టల కొమురయ్య జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి కిష్టయ్య పెండం ఏకూలు ముదిరాజ్ దాసరి ఓదెలు ముదిరాజ్,నేదులు సమ్మయ్య ముదిరాజ్ రాయిల్ల ఓదెలు ముదిరాజ్ అదేవిధంగా పిట్టల రామయ్య ముదిరాజ్.పెండెం లింగయ్య ముదిరాజ్.రాయి ళ్ల రమేష్ ముదిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ ఎఫ్ ఐ ఆటల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 26:షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం




ముగిసిన ఎస్ ఎఫ్ ఐ ఆటల పోటీలు బహుమతులు అందచేస్తున్న ఎంఈఓ గుండా కృష్ణ మూర్తి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను , వ్యవసాయ కార్మిక సంగం కందుకూరు కోటేష్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ షరీఫ్, డివిజన్ అధ్యక్షులు జగదీశ్ కార్యదర్శి కోరే రమేష్, ప్రైవేట్ మరియు ప్రభుత్వ పిఈ టిలు బహుమతి లు అందచేయడం జరిగిందిహాలియాబీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి బాల బాలికలకు క్రీడా పోటీల లో గెలుపొందిన బాలుర పాఠశాల స్థాయి మొదటి బహుమతి తిరుమల గిరి జెడ్ పి హెచ్ ఎస్ రెండవ బహుమతి మైనార్టీ గురుకుల నిడమనూరు కళాశాల స్థాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ బహుమతి మోడల్ స్కూల్ నిడమనూరు బాలికల జట్టు ప్రధమ బహుమతి బీసీ గురుకుల తుమ్మడం రెండవ బహుమతి కేజీబీవీ హాలియా జట్టు లు గెలుపొందటం జరిగింది.పిడి వెంకట్రాంరెడ్డి పీఈటీలు రమేష్ పరమేష్ నరేష్ రాము చంద్రం కోటి సురేష్ గిరి ముత్తు ఎస్ఎఫ్ఐ నాయకులు చందు వర్షిత్ జానీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# హెచ్ ఐవి, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ..

సుఖ వ్యాధులతో బాధపడే ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్షలు చేపించుకోవాలి..

జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




సుఖ వ్యాధులతో బాధపడే ప్రతి ఒక్కరు హెచ్ ఐవి స్క్రీనింగ్ చేపించుకోవాలనీ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏరియా హాస్పిటల్ లోని ఐసిటీసీ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి, ఎయిడ్స్, సుఖవ్యాధులపై ర్యాలీ నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నర్సింగ్, ల్యాబ్ స్టూడెంట్స్, విద్యార్థులతో ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేస్తూ, పాటల రూపంలో అవగాహన కల్పించారు. కరపత్రాలు, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సంధ్భర్బంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ ఐ వి తో బాధ పడే ప్రతి ఒక్కరూ విధిగా ఏఆర్ టి మందులు వాడాలని కోరారు. హుజూరాబాద్ ఏరియా హాస్పిటల్ లో ఏ ఆర్ టి మందులు అందుబాటు లో ఉన్నాయన్నారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఏ ఆర్ టి మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలం జీవించవచ్చున్నారు. హెచ్ ఐ వి గురించి సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1097 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఆర్ ఎంఓ సుధాకర్ రావు, డాక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఐసిటిసి సూపర్వైజర్ పిఆర్ శ్రీనివాస్, ఐసిటిఎస్ కౌన్సిలర్ బి.సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ జీ.ప్రశాంత్, ఎస్ టి ఎస్లు దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, సులోచన, ఉమ, రవీందర్, భాస్కర్, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో హైడ్రా తరహా కూల్చివేతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఎమ్మార్వో నివాస గృహం పక్కనే ఉన్న పాత పోలీస్ స్టేషన్ పక్కన కూల్చివేతలు.ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న సుమారు పది సముదాయాలను హైడ్రా తరహాలో భద్రాచలం పంచాయతీ అధికారులు కూల్చివేత 60 సంవత్సరాలుగా వ్యాపారాలు చేస్తున్న సముదాయాన్ని జెసిబిల సహాయంతో కూల్చి వేశారు. పోలీస్ భవనం నిర్మించడానికి ఈ కూల్చివేతలు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో వ్యాపారులు వారి జీవన ఉపాధి కోల్పోయామని మా కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో బడాబాబులు ప్రభుత్వ భూములు ఆక్రమించి భవనాలు నిర్మించుకున్నారని వారి భవనాలు కూడా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

ఇరుగు జ్ఞానేశ్. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో ఇరుగు జానేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల మేరకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.ఇల్లు లేని పేదలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇండ్లు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి అయినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కులం చూడకుండా మతం చూడకుండా పార్టీలకు అతీతంగా పేద ప్రజల అందరికీ న్యాయం చేయాలని ప్రతి పేదవారికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకులం కోరుకుంటున్నాం.

# 23 మహిళా సంఘాలకు 2 కోట్ల రూపాయల చెక్ విడుదల

ఆర్ఎం అనిల్ కుమార్,డీపీఎం నర్సిములు,మరికల్ బ్రాంచ్ మేనేజర్ పార్వతి

ప్రజాగొంతుక,చౌడాపూర్:




చౌడాపూర్ మండలం లోని మరికల్ గ్రామ ఎస్బిఐ బ్రాంచ్ నందు ఆర్ఎం అనిల్ కుమార్,డీపీఎం నర్సిములు,మరికల్ బ్రాంచ్ మేనేజర్ పార్వతి ఆధ్వర్యంలో గురువారం రోజున 23 మహిళా సంఘాలకు గాను 2,00,00,000 (2కోట్ల ) రూపాయల చెక్ ను మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయంకృషితో పెట్టుబడులు పెట్టి,వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది జె.కిరణ్ రెడ్డి, ఎన్.నాగరాజు,ఏపీఎం శ్రీనివాసులు,గ్రామ పెద్దలు నరసింహారెడ్డి,సీసీలు బాలరాజు, అరుణ,శ్రీనివాసులు,వివో ఏలు శ్రీనివాసులు,చంద్రశేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

# ఉరితాడుగా మారిన మన ఊరు మనబడి బిల్లులు

## పిల్లల భవిష్యత్తుకై పనులు చేయించాం బిల్లులు రాక ఉరితాడై పీల్చుకు తింటున్న అప్పుల బాధ

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



తెలంగాణలోని అన్ని పాఠశాలలకు మైనర్ రిపైర్లు మరియు మేజర్ రిపేరు అని అప్పుడున్న గవర్నమెంట్ పనులను చేయించడం జరిగింది. అయితే అట్టి పనులు చేసిన వారు కాంట్రాక్టర్లు కారు రాజకీయ నాయకులు అంతకంటే కారు కేవలం అభం శుభం ఎరుగని నిరుపేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రులు మాత్రమే అయితే వారే అప్పుడున్న పాఠశాల కమిటీ చైర్మన్గా ఉండడం జరిగింది. అప్పుడున్న చైర్మన్ లందరితోనూ అట్టి పనులను చేయించడం జరిగింది. అయితే వాళ్ళు ఏ రాజకీయ పక్షానికి సంబంధం ఉన్న వ్యక్తులు కారు అయినప్పటికీ అధికారుల యొక్క అత్యుత్సాహంతో ముఖ్యంగా ఇంతకుముందు వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహించిన నారాయణరెడ్డి కలెక్టర్ గారి అత్యుత్సాహంతో ఇట్టి పనులను వేగవంతం తో పూర్తి చేయించడం జరిగింది. ఇప్పుడు వారి యొక్క పరిస్థితులు అగమ్య గోచరంగా మారడం జరిగింది అప్పుడు చేయించిన అధికారులు ఏ ఒక్కరు కూడా రెస్పాండ్ కావడం లేదు వారికి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఒక్క రూపాయి కూడా డబ్బులను ఇవ్వకుండా ఇప్పుడు వచ్చిన గవర్నమెంట్ వేరే మహిళా సంఘాలతో పనులను చేయించడం జరుగుతుంది. కానీ ఒకటే స్కూలుకు సంబంధించి ఇప్పుడు చేస్తున్న వ్యక్తులకు మాత్రం డబ్బులు ఇవ్వడం జరుగుతుంది .ఇంతకుముందు మీరు బీఆర్ఎస్ వారి పరిపాలనలో చేయడం జరిగింది అని నేటి గవర్నమెంట్ వారి యొక్క డబ్బులను విడుదల చేయడం లేదు కావున ప్రభుత్వ పాఠశాలకు తమ సొంత డబ్బులతో పనులు చేయించిన నిరుపేద విద్యార్థులను కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివించిన తప్పులకు మాత్రమే వారి యొక్క తల్లిదండ్రులకు ఇలాంటి శిక్షలు వేయడం జరిగింది. కావున ఇప్పటికైనా కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెరువు తీసుకొని ఈ పేద విద్యార్థులను చదివించిన పాపానికి అప్పుల పాలు అయినా ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు చేసిన పనులకు మన ఊరు మన బడి పనులు మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో చేసిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించి వారికి భరోసాను కల్పించగలరని మా యొక్క ప్రార్థన అదేవిధంగా ఇప్పుడు చేస్తున్న వ్యక్తులకు డబ్బులు రావడం జరుగుతుంది. కానీ మేము ఇట్టి పనులు చేసిన పాపానికి మేమే బాధ్యత వహిస్తూ ఇంట్లో పోరు భరించలేక మిత్తులు కట్టుకోలేక సామూహికంగా ఉరి వేసుకుని చావడానికి అయినా సిద్ధం కావడం జరిగింది. కావున మాపైన దయ తలచి గౌరవ ముఖ్యమంత్రి గారు మా యొక్క పెండింగ్ బిల్లును చెల్లించ గలరని మనవి ఇట్టి నిరసన కార్యక్రమంలో పరిగీ తాలుకలో ఉన్న అన్ని గ్రామాల యొక్క పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు మరియు ఘనపూర్ రాఘవేందర్ గౌడు అయినా పూర్ మాజీ ఎంపిటిసి విజయ ఆంజనేయులు. బడంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారు తదితరులు అందరూ పార్టీలతో సంబంధం లేకుండా ఇట్టి కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది

# టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన తిరుపతి రాథోడ్.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 26:**

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్ గాంధీభవన్లో నూతనంగా ఎన్నికైనటువంటి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేసిన హిందూ ఐక్యవేదిక

**ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్ప**



తిరుమలలో పవిత్రమైన ప్రసాదం లడ్డూను అపవిత్రం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల ఆర్డీవోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. హిందూ ఐక్య వేదిక పెద్దలు మాట్లాడుతూ హిందువులకు ఆరాధ్య దైవమైన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుమలలో అత్యంత పవిత్రమైన ప్రసాదం లడ్డూను అపవిత్రం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని దేవాలయ పవిత్రను కాపాడాలని దేవాదాయ,ధర్మాదాయ శాఖను రద్దు చేయాలని దేవాలయాల్లో రాజకీయ నాయకుల ప్రాధాన్యతను తగ్గించాలని మరియు తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమతస్తులను తొలగించాలని తిరుమల తిరుపతి దేవస్థానమే స్వయంగా గోశాలను నడుపుతూ వాటి ద్వారా వచ్చే ఆవు నెయ్యిని స్వామి వారికి స్వయంగా సమర్పించాలని ఆవు నెయ్యి టెండర్లను రద్దుపరిచి దేవస్థానమే స్వయంగా ఆవు నెయ్యిని తయారు చేయాలని మరియు దేవాలయ నిర్వహణను ధార్మిక సంఘాలకు అప్పగించాలని హిందూ ఐక్యవేదిక ద్వారా కోరారు.

# గుంతల మయంగా మారినఉదన్ రావుపల్లిగ్రామ రోడ్డు

## ఉన్నతాధికారులు పరిశీలించాలి

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**





దోమ మండల పరిధిలోని అనుబంధ గ్రామం ఉధన్ రావు పల్లి గ్రామ రోడ్డు గుంతల మాయంగా మారి రాకపోకలు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నాయని ఎన్నోసార్లు ఉన్నత అధికారులకు చూపగా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు గ్రామంలో ఉన్న విద్యార్థులు స్కూళ్లకు వెళ్లడానికిఎంతో బాధపడుతున్నారు.కిలోమీటర్ దూరంలో ఉన్నదోమ మండలాన్ని సందర్శించడానికి ఎంతో బాధాకరంగా ఉంది. కాలు పెడితే ఏమైపోతామో తెలియని లోతు గుంతలుగా మారిపెద్దమనుషులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో ఇండ్ల ముందు నీళ్లు నిలువ ఉండి. దోమలుఇళ్లల్లోకి రావడం.డెంగ్యూ మల్లేరియా వంటి వ్యాధులు.సంభవిస్తున్నాయి.అందువలన ఉన్నత అధికారులు స్పందించి వెంటనే క్లీన్ చేయించాలని రోడ్లపై మట్టి వేయాలని. గ్రామంలో ఉన్నపెద్ద మనుషులు యువకులు కోరడం జరుగుతుంది.

# నూతన ఎంఈఓ గా పదవి బాధ్యత సంతోషం వ్యక్తం చేస్తున్న బొంపల్లి గ్రామస్తులు

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



దోమ మండలం బొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకట్ సార్ రు దోమ మండలం ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ పెద్దలు,యువకులు వెంకట్ సార్ ని సత్కరించాడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ బొంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఉంటూ మండలం ఎంఈఓ గా కొనసాగడం చాలా సంతోషంగా ఉన్నదని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షెఫీ, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సింహా రెడ్డి,చంద్రశేఖర్,రాము,బషీర్,రమేష్,ఇంతియాజ్,ప్రభు, మహేష్,యాదయ్య,కృష్ణయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెయింటర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ బందు పిలుపును విజయవంతం చేయండి

**తెలంగాణ పెయింటర్స్ కార్మిక సంఘం**

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా**



పెయింటర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్%ేు% తెలంగాణ పెయింటర్స్ కార్మిక సంఘం 26 సెప్టెంబర్ నుండి 28 సెప్టెంబర్ వరకు బందుకి పిలుపు ఇవ్వడం జరిగినది అని సంఘం అధ్యక్షులు మంచర్ల సదానందం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల పెయింటర్స్ కార్మికులందరు ఎదురుకుంటున్న సమస్యల పైన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సబ్యులకు,యజమానులకు కొన్ని సూచనలు చేశారు.

1). బుక్ రేట్ ప్రకారమే వర్క్ చేయవలెను.
2)ప్రతి కార్మికుడు సంఘ సభ్యత్వం కలిగి ఉండాలి
3)జీవిత భీమా కార్మికుడు చేయించుకోవాలి.
4) సంఘం కార్డు ఉన్నవారికే ఇంటి యజమానులు పనులు ఇవ్వాలి
5) ఇతర రాష్టం నుండి వచ్చిన కార్మికులకు పనులు ఇవ్వరాదు.
6)పనికి సంబంధించిన అగ్రిమెంట్ తప్పకుండా మేస్త్రి రాయించాలి.

ఇలా పలు సమస్యల మీద చర్చించి 3 రోజులు అనగా సెప్టెంబర్ 26నుండి సెప్టెంబర్ 28 వరకు పనులు బంద్ పాటించాలని కోరారు.కావున ప్రతి ఒక్కరు కూడా బాధ్యతతో ఈ యొక్క బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మరియు సెప్టెంబర్ 28 రోజున ఉదయం. 9.00 గంటలకు భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం భవనము రాంనగర్ మంచిర్యాల వద్ద జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది కాబట్టి మేస్త్రీలు, హెడ్ మేస్త్రీలు, లేబర్ కార్మికులు అందరు తప్పకుండా హాజరు కావలెను అని తెలిపారు.

అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను కార్మిక సోదరులకు అందే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 5000 రూపాయల పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం డి జమీల్, గని, ఎం శ్రీనివాస్, కిషన్, రవి, రాజేందర్, రాజబాబు, బుక్య రాజు,నారాయణ,రాజు, రాఫిక్, మజీద్, పాష, కృష్ణ, సాదిక్, మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా ఘన నివాళి అర్పించిన రజక సంఘం.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 26:**



తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెద్దగొట్టిముక్ల గ్రామంలోని ఐలమ్మ విగ్రహన్నికి మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్న రజక సంఘం.ఈ కార్యక్రమంలో రజక సంఘం సోదరులు పాల్గొనటం జరిగింది.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం...

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీక్య నాయక్ మృతి బాధాకరం

**సీపీఐ జాతీయ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**



డిండి మండలం జాల్ తండా గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ సీనియర్ సభ్యులు రామావత్ బీక్య నాయక్ బుధవారం మృతి చెందడం బాధాకరమని బీక్య నాయక్ స్వగ్రాహం జాల్ తండాలో బీక్య నాయక్ పార్థిక దేహంపై సీపీఐ పార్టీ ఎర్ర జండాను కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూబీక్య నాయక్ కమ్యూనిస్ట్ పార్టీలో చురుకుగా పాల్గొని పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండేవాడని ఆయన అన్నారు. బీక్య నాయక్ ఎప్పుడు ఎర్ర చొక్కాను ధరించేవాడని,చివరి శ్వాస వరకు ఎర్రచొక్క ధరించి చనిపోయాడని బీక్య నాయక్ జీవితం ఆదర్శ ప్రాయమని అన్నారు.పార్టీ బలోపేతానికి బీక్య నాయక్ కృషి అభినందనీయమని పల్లా కొనియాడారు.నివాళులర్పించిన వారు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దీన్,సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్,తిప్పర్తి విజేందర్ రెడ్డి,దేవరకొండ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,దేవరకొండ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగా రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,సీపీఐ నాయకులు వంకేశ్వరం చక్రి, ప్రజాపక్షం జర్నలిస్ట్ దర్శనం విష్ణు, కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి. ఎర్ర కృష్ణ జాంభవ్

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:**




దేవరకొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని వారి జయంతి సందర్భంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా డివైజేఏసీ రాష్ట్ర చైర్మన్ న్యాయవాది ఎర్ర కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది నూనె సురేష్, అందుగుల సైదులు, సెల్వది పెద్దులు,న్యాయవాది కొమ్ము రాజశేఖర్,సిద్దు, రవి, బాలు, అరవింద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్మంతునిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ముత్తారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.హన్మంతునిపేట పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థుల గ్రహణ శక్తి మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్లను తొలగించాలని, విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. హన్మంతునిపేట అంగన్ వాడి కేంద్రంలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ముత్తారం గ్రామం లోని అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు లక్ష్యాల నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిశీలించిన కలెక్టర్ మరో భవనం లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ లు జి. దశ రథం, పి.నాగరాజు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగొట్టుముక్కలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 26:**



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేట మండలం పెద్ద గోటిముక్కుల గ్రామంలో గురువారం చాకాలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని స్థానిక రజక సంఘం నాయకులు ఆమె విగ్రహనికి పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిరు. తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగనిపోరాటం చేసిన నాయకురాలు అన్ని ఈ సందర్భంగారజక సంఘం నాయకులు కొనియాడారు.

# సుందరయ్య భవన్ లో చిట్యాల ఐలమ్మ జయంతి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 26: షేక్ షాకీర్ ::హాలియా**




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా బారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో స్థానిక హాలియా సుందరయ్య భవన్ లో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలుచిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26,1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది.అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు నల్లవెల్లి జగదీష్ కొర రమేష్ జానీ వర్షిత్ మల్లయ్య వెంకన్న సైదయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహణ...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



పెద్దపల్లి జిల్లా లోని రాఘవపూర్ జెడ్. పి . హెచ్ .ఎస్, పాఠశాల నందుపెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యకారమం లో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు స్వప్న, ఫైనాన్స్ లిటరసీ సేరు సంధ్యారాణి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఏర్పటు చేసిన సంకల్ప్ 100 రోజుల కార్యక్రమం లో బాగంగా ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, మరియు శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారుపిల్లల బద్రత కొరకై పని చేసే హెల్ప్లైన్ నంబర్లు మరియు పోక్సో చట్టము,లింగ నిషేద చట్టము,బాల్య వివాహ నిషేద చట్టము,లింగ వివక్షత,ఋతుక్రమము,వ్యక్తిగత పరిశుభ్రత,క్లోత్ ప్యాడ్,వినియోగం,ఉపయోగాలు,మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈకార్య క్రమంలో హెడ్మాస్టర్ బి. హనుమంతు మరియు ఉపాధ్యాయ భృందం,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధన ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**

జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైక్వాండ్ పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో జాతీయస్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్-22న హైదరాబాద్ లోని యూసఫ్ గూడ లో చీఫ్ ఆర్గనైజర్ సింధు తపస్వి ఇంటర్నేషనల్ క్రీడాకారిణి ఆధ్వర్యంలో జరిగిన మొదటి జాతీయ స్థాయి కుంగ్ ఫూ %ఒ% కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు జాతీయ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి జిల్లా లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుండి 24 మంది బాలికలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో బాలికలు 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారని అన్నారు.జాతీయ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండ్ పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ హీరో సుమన్ తల్వార్, మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు మాస్టర్ జి. సతీష్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా,గురువారం డిండి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్ ,ఏపిఎం పురుషోత్తం ఏపీఓ జయరాజ్, శివానందం, శివాజీ ,పీటర్, సురేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**




తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా,గురువారం డిండి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై పెనుబారం “నిత్యవసర సరుకుల ధరలు తక్షణమే తగ్గించాలి”



కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించని ఎడల
రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగులు చేస్తాం
సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్

**వరంగల్, సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):**

వరంగల్ మండల సమితి పోచమ్మ మైదాన్ సెంటర్లో సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ఎన్నడు లేని విధంగా ఉల్లిగడ్డ పై పెరిగిన ధరలు పెంచి పేద ప్రజల పైన పేనుభారం వేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగులు చేస్తామని వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి ముఖ్య అతిథిగా పాల్గొని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాష్మీయ, కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, గన్నారపు రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి కాసిం వరంగల్ మండల నాయకులు జన్ను రవి పరికరాల రమేష్, ఎండి అంజాద్, దశ్రు, మెడిదిఅశోక్, అరె రాజు, మహిళ సమైక్య మండల కార్యదర్శి బచ్చల స్వప్న, మండల నాయకులు కొయ్యడ మనోహర్, యారా మల్లయ్య, మశికె సుధీర్, సుప్రియ, టి లక్ష్మి, వసంత, భార్గవి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# శ్లోక స్కూల్ నందు విద్యార్థులతో మానవహారం,స్వచ్ఛ ప్రతిజ్ఞ హి సేవ కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 26: షేక్ షాకీర్: హాలియా**







నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా శ్లోక స్కూల్ నందు విద్యార్థులతో మానవహారం,స్వచ్ఛ ప్రతిజ్ఞ హి సేవ కార్యక్రమంకార్యక్రమంలోమరియుస్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ శ్లోక స్కూల్ నందు విద్యార్థులతో మానవహారం,స్వచ్ఛ ప్రతిజ్ఞ మరియు పరిసరాల పరిశు భ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్ చైర్మన్ కుకడాల ఆంజనేయులు , మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు,అలాగే విద్యార్థులు తమ యొక్క ఇంటిని,ఇంటి పరిసరాలను, స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుటకు మరియు విరివిగా మొక్కలు నాటుటకు పాటుపడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త ,ను వేరు చేయు విధానం గురించి,విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతను విద్యార్థి దశనుంచే అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్ ప్రిన్సిపల్ , మునిసిపల్ మేనేజర్ యం ఏ రషీద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్,వార్డ్ ఆఫీసర్లు సైదులు,శ్రీరాములు,స్కూలు ఉపాధ్యాయులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విరవనిత ఐలమ్మ

**చౌడాపూర్ మండల విద్యాధికారి రామచంద్రయ్య**











చౌడాపూర్,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ప్రభులు, చౌడాపూర్,కులకచర్ల మండలాల హాబీబ్ రాంచేందర్ పాల్గొన్నారు.ఐలమ్మ జ్ఞప్తకర్థం మండల స్థాయి క్విజ్ టాలెంట్ పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ కప్,శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.సీనియర్ విభాగంలో మొదటి బహుమతి చౌడాపూర్ పాఠశాల విద్యార్థి అనూష గెలుపొందారు.రెండవ బహుమతి శివనీల గెలుపొందినారు.అదేవిదంగా జూనియర్ విభాగంలో మొదటి బహుమతి బి.శివప్రసాద్, రెండవ బహుమతి శృశాంత్ కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల నుంచి గెలుపొందినారు.మూడవ బహుమతి చకల్ పల్లి పాఠశాల భాను ప్రియా గెలుపొందినరు. వారందరికీ గోల్డ్ సిల్వర్ శాలువాతో సన్మానించి పోటీ పరీక్షలో పాల్గొన్నా వారందరికీ నోట్ బుక్స్,పెన్నులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాధ్యాయులు మల్లి కార్జున్,బాలచందర్,అనిల్,రాందాస్,సురేష్,శీను, బాలరాజ్, ఘంటసాల పెంటయ్య, శంకరాయ్య,నర్సింలు,హరిచందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,ఉమాపతి రెడ్డి,చాకలి యాదయ్య,బి.వెంకటేష్,సత్యయ్య, రాములు,ఎరుకలి యాదయ్య,సన్యాసి కృష్ణయ్య,తొంబు చిన్నయ్య,మణికంత,గోపాల్ నాయక్,దామోదర్ రెడ్డి,సలీమ్, యాదయ్య,పాఠశాల చేర్మెన్ అలవేలు,చెందు,నర్సింహా, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి వీరనారి చాకలి ఐలమ్మ మహిళల చైతన్యానికి ప్రతీక

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,లిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాంరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**




తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలిపారు.గురువారం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శంషాబాద్ లోని నిర్వహించిన జయంతి కార్యక్రమానికి చాకలి ఐలమ్మ విగ్రహంనికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన లిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాంరాజ్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎత్తున రజక సంఘం నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నూతన ఎంఈఓ గా గురువ రావు

**ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన గురువ రావు. మండల పరిధిలోని దేవలమ్మ నాగవరం గ్రామ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. హై స్కూల్ ఉపాధ్యాయులు ఎంఈఓ గురువ రావు కు స్కూల్ తరఫున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ జ్యోతి, ఎస్.కె ఉస్మాన్, గీతా రాణి, అంజయ్య,నిర్మల రాణి,శ్రీలత,రేవతి,విజయ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**



దేశం ఒక గొప్ప నిబద్ధత గల నేతను కోల్పోయిందని ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసే అతికొద్ది మంది నాయకులలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఒకరని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.గురువారం కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు, సామాజిక నేత తూల రాజేందర్ రావులతో కలిసి పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా డిల్లీ జె ఎన్ యులో సీతారాం ఏచూరి పోసించిన పాత్ర అప్పట్లో దేశ వ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని పార్లమెంట్ సభ్యుడుగా, రాజ్యసభ సభ్యుడిగా దేశ రాజకీయాలలో లౌకిక వాదం కోసం జీవితాంతం పోరాటం చేసిన నాయకుడున్నారు. దేశ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని నిరంతరం గళం విప్పిన మహా నాయకుడని దేశంలోని పేద ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించడంలో ఏచూరి ముందున్నారని ఆయన లేని లోటు తీర్చరానిదని పేట భాస్కర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, సిపిఐ నేత చెన్న విశ్వనాథం, గ్రంథాలయ అధ్యక్షులు రాస భూమయ్య, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు సిపిఎం జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ నాయకులు కుంజం శంకర్, ఎం డి మౌలానా, ముఖ్రామ్, రాదక్క, శాంతక్క,షాహిద్ మహ్మద్ షేక్, వంశీ,అలీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీతో పాటు పలువురిని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**



కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు తాటికొండ విష్ణు భార్య మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం రోజున మండలంలోని ఐలాపూర్ లోవిష్ణు స్వగృహం లో మాజీ ఎంపీపీ విష్ణుతో పాటు ఇతర కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు ఇదే గ్రామానికి చెందిన పైడిపల్లి దయాకర్ రావుకోరుట్ల లో ఇటీవల మరణించగా దయాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇదే మండలంలోని సంగేమ్ గ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తల్లి సోదరుడు ఇటీవల మరణించక శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం మాజీ ఎంపిటిసి పోతుగంటి వెంక గౌడ్ ముంజ రాజా గౌడ్ ఎన్నమనేని రామచంద్రరావు మహేష్ రెడ్డి తాటికొండ మోహన్ తదితరులు ఉన్నారు

# వృద్ధ తల్లిదండ్రులకు బాసటగా ఈశ్వర్ ఫౌండేషన్

**ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/బొమ్మలరామారం**



నిరాధారణకు గురైన వృద్ధ తల్లిదండ్రులకు బాసటగా ఈశ్వర్ ఫౌండేషను నిలుస్తుందని పౌండేషన్ అధ్యక్షులు మండల శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్ యాదవ్ అన్నారు. కొడుకులు ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని సమాజంలో మనం ఉండడం సిగ్గుచేటు అని ఆయన అలాంటి తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని వారికి అన్ని విధాలుగా అండగా ఈశ్వర్ ఫౌండేషన్ నిలుస్తుందని ఆయన అన్నారు.మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధ తల్లిదండ్రులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు హార్దిక సహాయం చేస్తున్న ఈశ్వర్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, మహిళా అధ్యక్షురాలు, సునీత, హాజీపురం మాజీ సర్పంచ్ కవిత వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతో పాటు శిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి...

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**










సుల్తానాబాద్ మండలం, భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు దుర్గబాయి మహిళ శిశు వికాస కేంద్రం, ఎల్. ఎం.డి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎ జి టైలరింగ్ – బ్యూటిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణ తరగతులలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు టైలరింగ్ – బ్యూటిషన్ సంబందించిన సమగ్రిని విద్యార్థులకు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్ర సంస్థ యాజమాన్యంతో, తెలంగాణ ఉమెన్స్ కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి తో కలిసి పంపిణి చేసి అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభమునకుముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కి విద్యార్థులు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు తదుపరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యా తరగతులల్లో శిక్షణ తీసుకొని విద్యార్థుల స్వతగా నిలబడాలని అన్నారు. 2011–12 సంవత్సరం నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే కస్తూర్బా బాలికల విద్యాలయ నిర్మాణం కోసం ఆరోజు భూమి పూజ చేసిన అనంతరం సంవత్సరంలోపే కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని నిర్మాణం పూర్తి చేసుకొని 6–7 తరగతుల నుండి ఈ పాఠశాలను ప్రారంభించుకోవడం జరిగిందిఈరోజు కస్తూర్బా బాలికల విద్యాలయం పాఠశాల స్థాయి నుండి ఇంటర్ స్థాయికి ఎదగడం చాలా గర్వంగా, సంతోషంగా ఉంది అని తెలిపారు గత పాలకులు వారి స్వార్థం కోసం ప్రభుత్వ పాఠశాలలను, కాలేజీ లను నాశనం చేశారని విమర్శించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఇంకా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనతో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. టీచర్స్ అడిగిన విధంగా విద్యాలయన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికలకు చదువుతోపాటు అన్ని రకాల నైపుణ్యాలను అందించడం కోసం నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ తరగతులను విద్యార్థులను ఉపయోగించుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ విజయ శ్రీ, డిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం .స్వప్న, విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి ఐలమ్మ జీవితం

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**




భావితరాలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ జీవితం అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రం అయిన కోరుట్ల పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య అనిల్ తో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు రుద్ర శ్రీనివాస్ గంధం గంగాధర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

# ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

**స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి**

**ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి**

**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



కేశంపేట పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు.2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది.పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

# తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆవిర్భావం...




**ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఉపాధ్యాయులలో మానసిక ఆరోగ్యం మరియు క్రీడా సామర్థ్యాల పెంపు లక్ష్యంతో తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్ ఏర్పడింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎన్నికల్లో హనుమకొండ కు చెందిన స్టాలిన్ బేగ్ టిటిసిఎ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్లకు చెందిన జయ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇనారా పవార్ (జగిత్యాల) , సిద్ధిక్ (సూర్యాపేట) మరియు కోశాధికారిగా ఆదిలాబాద్ కు చెందిన ఉపేందర్ రాథోడ్ తదితరులతో కమిటీ ఏర్పడింది. క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిరిసిల్లకు చెందిన శర్మన్ నాయక్ ను ఎన్నుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దసరా సెలవులలో తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన ప్రతి సంవత్సరం ఈ క్రీడలు నిర్వహించాలని లక్ష్యంతో తెలంగాణ టీచర్స్ క్రికెటర్ అసోసియేషన్ ను స్వచ్ఛందంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన స్టాలిన్ బేగ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వానికి రాష్ట్రస్థాయిలో టిపిఎల్ 2 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లా నుండి ఒక టీం చొప్పున హనుమకొండ, కరీంనగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలోని క్రీడా వేదికలలో ప్రిలిమినరీ పోటీలు నిర్వహించి విజేతలైన నాలుగు జట్లతో హైదరాబాదు లో ఫైనల్ మ్యాచ్ లు నిర్వహిస్తామని తెలిపారు. ప్రముఖుల సమక్షంలో విజేతలకు ట్రోఫీ మరియు ఇతర బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి గల ఉపాధ్యాయులు 6304140710, 9000126576 మరియు 8074189144 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నీలం మధు ముదిరాజ్

**ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 26**



వెట్టిచాకిరి చేతులతో బంధుక్ లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారుఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు.నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ మరియు బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి వెంకటేశ్ మురళీ రాజ్ కుమార్ ఆంజనేయులు నారాయణ రెడ్డి చాకలి సత్తయ్య చాకలి కృష్ణచాకలి బాబు నర్సింలు యాదయ్య కిషోర్ గోపాల్ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అగ్ని వీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలి...

**జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన**
**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**





అగ్ని వీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన అన్నారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన భారత త్రివిధ దళాల్లో కీలకమైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'అగ్ని వీర్ వాయు' నియమకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్ని వీర్ వాయు నియామకాల పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ దేశాల యువత దేశ రక్షణ రంగంలో ముందుకు వచ్చి పని చేస్తున్నారని, మన దేశం కోసం పనిచేసే అవకాశం విద్యార్థులు ఉపయోగించుకోవాలని, వాయుసేన రంగంలో ఉద్యోగాల పట్ల అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, ఎస్.కె. జైనా (ఎన్.సి.ఓ) లు మాట్లాడుతూ ఇంటర్, డిప్లమా, అర్హతలు, దరఖాస్తు చేసుకొనే విధానం, దేశ సేవలో పాలుపంచుకునే అవకాశాలు, ఎయిర్ ఫోర్సులో కెరీర్ అవకాశాలు, ఎంపిక విధానం, ప్రిపరేషన్ తదితర వివరాలు, ఇంటర్మీడియట్లో సైన్స్, నాన్ సైన్స్ సబ్జెక్టుల వారు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్స్ పి మైత్రేయి, ఎన్. రామచంద్రారెడ్డి, జి. రవీందర్ రెడ్డి, వివిధ కళాశాలల అధ్యాపకులు, వెయ్యి మంది పైగా ఇంటర్ డిగ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీపడని పోరాటయోధుడు సీతారాం ఏచూరి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**
**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**



నమ్మిన సిద్ధాంతం కోసం ఆజన్మాంతం పోరాటం చేసిన గొప్ప నాయకుడు సీతారాంఏచూరి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇటీవల మరణించిన సి.పి.ఐ.(ఎం) అఖిలభారత కమిటీ ప్రధాన కార్యదర్శి మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి సంస్మరణ సభ నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఈరోజు జరిగింది ఈ సభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మార్క్సిస్టు మేధావి అనుక్షణం పేద ప్రజల కోసం పోరాడిన గొప్ప నాయకుడని నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్దవారినైనా ఎదిరించిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు అలాంటి వ్యక్తి మరణించడం భారత వామపక్ష రాజకీయాలకు తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కమ్యూనిస్టు పార్టీ నాయకులు చెన్న విశ్వనాథం రాస భూమయ్య సుతారి రాములు పేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు ఏం చేశారని మావోయిస్టు సంబరాలు

**మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలు**



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గిరిజనులకు, గిరిజన గ్రామాలకు ఏం చేశారని మావోయిస్టులు వారోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారని మావోయిస్టులను ప్రశ్నిస్తూ ఆదివాసీ హక్కుల సంఘం పేరిట గురువారం మావోయిస్టు వ్యతిరేక కరపత్రాలు దుమ్ముగూడెం మండలంలో వెలిశాయి. మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 21వ తేదీ నుంచి వారోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ పార్టీకి వ్యతిరేకంగా మండలంలోని సీతానగరం, పెద్దనల్లబెల్లి, లక్ష్మీనగరం ప్రధాన కూడళ్లలో కరపత్రాలు వెలవడం సంచలనంగా మారింది. అయితే ఈ కరపత్రాలలో ఆదివాసి హక్కుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టులను పలు ప్రశ్నలను సంధించింది. మావోయిస్టు పార్టీ ఆవిర్భవించిన 20 సంవత్సరాల కాలంలో మావోయిస్టు పార్టీ ఏం సాధించినదని, ఆదివాసి ప్రాంత అభివృద్ధికి ఏం చేశారని, ఏ ఆదివాసి గూడానికైనా త్రాగునీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం, విద్యా, వైద్యం వంటి ఏవైనా సదుపాయాలు కల్పించారా, యువతను చదువుకోనివ్వకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపిస్తూ, యువత భవిష్యత్తును నాశనం చేయడం, అడవుల్లో బాంబులు పెడుతూ విధ్వంసకర చర్యలకు పాల్పడుతూ ఆదివాసీల జీవనోపాధిని దెబ్బతీయడం తప్ప మావోయిస్టు పార్టీ ఏం ఘనకార్యాలు సాధించినదో మావోయిస్టు పార్టీ నాయకులు తెలపాలంటూ ఆదివాసీ హక్కుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున ప్రశ్నిస్తున్నట్లు ఈ కరపత్రాలలో కనిపిస్తున్నది.

# సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ...

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్**
**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ అన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, సెప్టెంబర్ 28న జిల్లా లో వున్నా అన్ని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుంది తెలిపారు. లోక్ అథాలత్ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోదించుకోవాలని, కక్షీ దారులు తమ తమ కేసు లను రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు లోక్ అదాలత్ లో కేసు ల రాజీకి తమ వంతు సహకారమును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ లోక్ అదాలత్ లో పోలీస్ కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎలక్ట్రిసిటీ అథారిటీ కి సంబందించిన కేసులు, మనీ రికవరీ కేసులు, ఇతర సివిల్ కేసులు, మున్సిపాలిటీ కి సంబందించిన కేసులను కూడా రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపినారు. మన జిల్లాలో ఇప్పటివరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో సుమారు 1400 కేసులను రాజి మార్గం ద్వారా పరిష్కరించారని తెలిపినారు. సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటనా పోరాటానికి స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ

**శంషాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ ఆయిల్ కుమార్**
**శంషాబాద్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవ ప్రతిక, అదేవిదంగా ప్రతిఘటనా పోరాటానికి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని,శంషాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వై కుమార్, అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శంషాబాద్ పట్టణంలో ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన 6వ వార్డు కౌన్సిలర్ ఆయిల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ పోరాట యోధ, ఆత్మగౌరవ ప్రతీక, వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,బొబ్బిలి దీపక్ ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడువు తేదీ లోగా సి ఏం ఆర్. రైస్ సరఫరా చేయాలి.



**పౌర సరఫరా అధికారులతో కలెక్టర్.సమావేశం**

**ప్రజాగొంతుక ప్రతినిధి. కామారెడ్డి. (కరుణాకర్ ). సెప్టెంబర్ 26.24**

నిర్ణీత గడువులోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ నెల 30 లోగా సరఫరా చేయని పక్షంలో అపరాధ రుసుము విధించడం తో పాటు, వచ్చ వానా కాలంలో ధాన్యం కేటీయింపులు జరుగవ నీ తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2021-22, 2022-23 డిఫాల్ట్ అయిన మిల్లులపె క్రిమినల్ చర్యలు, రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి జి. రాజేందర్, సహాయ పౌర సరఫరాల శాఖ అధికారి నరసింహారావు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ




**దుమ్ముగూడెం కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి**

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ పోరాట వీర వనిత బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని దుమ్ముగూడెం కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి ప్రసంగిస్తూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలను ,ప్రజాస్వామిక పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా సీనియర్ సివిక్స్ అధ్యాపకులు వై. మల్లికార్జున మాట్లాడుతూ ,చాకలి ఐలమ్మ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ,విద్యార్థులకు చాకలి ఐలమ్మ గడీ ల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినారనీ, వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**

డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 నూతన అంబులెన్స్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బాలునాయక్,వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి 108 అంబులెన్స్ ను ప్రారంభించారు అత్యవసర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు ప్రజలకు ఏ ఆపద వచ్చినా వైద్య సేవల కొరకు 108 అంబులెన్స్ ను వినియోగించుకోవాలని అన్నారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు మంత్రులకు డిండి మండలానికి అంబులెన్స్ కావాలని ఎంతోమంది ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే అది నెరవేర్చే వరకు పనిచేస్తుందని ఆయన అన్నారు.పేద ప్రజల ఆరోగ్య సేవలకు అత్యవసర 108 అంబులెన్స్ అవసరమని ఆయన అన్నారు.పేద ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంఈఓ రాంచందర్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం




**చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

చౌడపూర్ మండలానికి ఎంఈఓ గా నూతనంగా నియమితులైన రామచందర్ ని ఘనంగా సన్మానించిన మరికల్ జడ్పీహెచ్ఎస్ జిహెచ్ఎం సర్వ మంగళ,మరియు ఉపాధ్యాయుల బృందం.అనంతరం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభిజ్ఞ,లక్ష్మీ,శ్రీరామ్ లను అభినందించిన ఎంఈఓ రాంచందర్ చిత్రలేఖనం ఉపాధ్యాయుడు పాండురంగయ్య చారి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చిత్రలేఖనం మరియు ఆటపాటల్లో కూడా తమ యొక్క కళలను వెలికి తీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మల్లప్ప,వెంకటయ్య,మల్లయ్య, విజయ్ ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతన విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి**

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**





జిల్లాలోని యువతను విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు సాంస్కృతిక, జానపద నృత్యం, జానపద గీతాపన, వ్యాస రచన, చిత్రలేఖనం, ఉపన్యాస, కవిత్వం వంటి రంగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ స్థానంలో వచ్చిన కళాకారులకు బహుమతులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వీర నారి చాకలి ఐలమ్మ జయంతి ఉన్నదని మహిళలు ఆమెను స్ఫూర్తి గా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలలో సైతం రాణించాలని సూచించారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇప్పుడు ఉన్న ఇండోర్ స్టేడియాన్ని రెనోవేశన్ చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉన్నారని, పోటీని తట్టుకొని విజయాన్ని అందుకునే విధంగా జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకొనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమాలను తిలకించారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, పి.ఈ.టి. సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా సీనియర్ కళాకారుడు దప్పు స్వామి విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వానికి రజాకార్ల ఆకృత్యలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ



శంషాబాద్ మున్సిపాలిటీ టౌన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘనముగా నివాళ్లు అర్పించిన బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అకృత్యలకు వ్యతిరేకం గా పోరాటం చేసిన పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు, సందర్భంగా రజక సంఘం నాయకులు శంషాబాద్ మున్సిపాలిటీ టౌన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ కీ, రజక సంఘం నాయకులు చాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేత



పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఆదేశానుసారం గురువారం రోజున చౌడపూర్ మండల కేంద్రంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,చౌడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని,ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఫ్రీ కరెంటు,మహిళలకు ఉచిత బస్సు,2 లక్షల రుణమాఫీ,500 కే సిలిండర్ ప్రతి హామీ ని పక్కగా నెరవేరుస్తున్నామని అన్నారు. అతి త్వరలో ప్రతి కుటుంబానికి డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ప్రభులు,ఉమ్మడి మండలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,వెంకటయ్య గౌడ్, మండల యువజన అధ్యక్షులు రాము,సలీం,అలవేలు,గోపాల్,చెన్నయ్య,బన్సీలాల్,శ్రీను,గోపాల్,శరత్,రమేష్,బాలరాజు,మణికంత, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## నూతనమండలవిద్యాధికారియాదగిరికిఘన సన్మానం ..



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**

గుర్రంపోడు మండల విద్యాధికారి గా నోముల యాదగిరి నియమించడంతో పిఆర్టియు సంఘ నాయకులు ఘనంగా సన్మానం చేశారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నేలపట్ల చంద్రశేఖర్ వెంకటరెడ్డి పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు ఎండి గౌస్ మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు

## చర్ల మండలంలో ఘనంగా కొత్తల పండుగ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలోని నాగులమ్మ గుడివద్ద గురువారం కొత్తల పండగ గిరిజన సంప్రదాయం ప్రకారం గుడి కమిటి భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ పూజారి దేవరబాల మాణిక్ రావ్ లక్ష్మి పూజలు నిర్వహించి సంబురాలు ప్రారంభించారు. పలుప్రాంతాలనుండి భక్తులు కొత్తలపండుగ సంబురాలకు హాజరయ్యారు ప్రతిఏడాది కొత్తపంటలు ఇంటికి వచ్చే సమయంలో నిర్వహించే కొత్తల పండుగకు ఆదివాసీలతోపాటు గిరిజనేతరులు.చర్ల మండల ప్రజలు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## కోడి కూయక ముందే తెరిచే బార్ షాపులపై "టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు"

శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్లో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5:30 గం లకే మద్యం విక్రయాలు చేసిన 3,650/- రూపాయలను స్వాధీనపర్చుకున్న టాస్క్ ఫోర్స్ మరియు హనుమకొండ పోలీసులు




వరంగల్, సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):

కమీషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు హన్మకొండ పోలీసులు హన్మకొండ పిఎస్ పరిధిలోని డబ్బాలు జంక్షన్ వద్ద గల శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్లో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5:30 గంటల సమయానికే బార్ అండ్ రెస్టారెంట్ తెరిచి మద్యం విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్న బార్ షాపు పై దాడి చేసి, కౌంటర్ పై ఉన్న మాచర్ల శ్రీనివాస్ తండ్రి రామస్వామి, ఓనర్ అయిన రవీందర్ తండ్రి ఓదెలును 3,890/- రూపాయల విలువ గల మద్యంను, కౌంటర్లో గల ఉదయం నుండి మద్యం విక్రయాలు చేసిన 3,650/- రూపాయలను స్వాధీనపర్చుకొని విచారణ నిమిత్తం హన్మకొండ పోలీసులకు అప్పగించడమైనది. ఈ అక్రమ మద్యం అమ్మకాలు పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రవికుమార్, ఎస్సై శరత్ మరియు టాస్క్‌ఫోర్స్ టీంని టాస్క్‌ఫోర్స్ ఎసిపి మధుసూధన్ అభినందించారు.

## రుణమాఫీ, ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం లో ఎంపీ డీకే అరుణమ్మ ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో**



షాద్ నగర్ నియోజకవర్గం లోని రాయికల్, అన్నారం గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ హాజరయ్యి బిజెపి సభ్యత్వం అందించడం జరిగింది.ఎంపీ అరుణమ్మ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలోనే ముగుస్తుంది కాబట్టి సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టి పెద్ద మొత్తం లో సభ్యత్వం నిర్వహించాలని కోరారు.ఈదేశం లో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న బిజెపి ని బలపర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను గడప గడప కు తీసుకెళ్ళినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.యాసంగి సీజన్ వస్తున్న కనీసం వానకాలం రైతుబంధు ఇవ్వని వరస్ట్ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.హైడ్రా పేరుతో హల్చల్ చేస్తూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని దుయ్యాపట్టారు.అన్నారం గ్రామం లో మహిళలు పెద్ద ఎత్తున భాజపా సభ్యత్వం తీసుకోవడంలో చాలా ఆసక్తి చూపించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.బిజెపి సభ్యత్వం ఎంపీ గారి చేతుల మీదుగా అన్నారం, రాయికల్ బిజెపి నాయకులు సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, జిల్లా సభ్యత్వ సహ ప్రముఖ్ కందూరి మనోహర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అండాపురం నర్సింహా గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, వంశీకృష్ణ,విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, మురళి, లక్ష్మీకాంత్ రెడ్డి,వెంకనోళ్ల, నర్సింహా,వెంకటేష్,వినోద్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలి:

అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్..

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



ఈ నెల 28.09.2024 తేదీన వనపర్తి జిల్లా కోర్ట్, ఆత్మకూర్ కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ సూచించారు..

## రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )సెప్టెంబర్. 26.24




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా సింగరాయపల్లి గ్రామానికి చెందిన చెన్నం లింగారెడ్డికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో మిరుదొడ్డి శ్రీనివాస్ మానవతా దృక్పథంతో స్పందించి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలతోని,డెంగ్యూ వ్యాధితో చాలామంది వివిధ వైద్యశాలలు చికిత్స పొందుతున్నారని వారికి కావలసిన ప్లేట్ లెట్స్ ను,రక్తాన్ని అందజేయడానికి రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేసినప్పుడే ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందన్నారు.రక్తదాత కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న లు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ లు పాల్గొనడం జరిగింది.

## లాప్ టాప్ లు ఎలా మాయ మయ్యాయి!?

**ప్రభుత్వ ఆస్తులకు భద్రత కరువేనా? ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 26(ప్రజా గొంతుక న్యూస్)**




ములుగు జిల్లా డిఇఓ కార్యాలయంలో రెండు లాప్టాప్ లు మాయ మయ్యాయి. ఇప్పటివరకు అవి ఎలా మాయ మయ్యాయో ఎవరికీ అంతుపట్టని హిస్టరీ గానే మిగిలింది. ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి భద్రత లేకపోవడం అధికారుల బాధ్యతా రాహిత్యమే అని పలువురు ఆరోపిస్తున్నారు. క్రింది స్థాయి సిబ్బంది నుండి పై స్థాయి సిబ్బంది వరకు దీనికి బాధ్యత వహించాల్సిందేనని పలువురు అనుకుంటున్నారు. ఒకసారి జరిగిన సంఘటన మరొకసారి జరగకుండా ఉండే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటూన్నారు. కాగా దీనిపై డీఈఓ ను వివరణ కోరగా పోలీసులకు కేస్ ఫైల్ చేయమని కోరడం జరిగిందని డి ఈ వో తెలిపారు. శాశ్వతమైన భవనం లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తడం జరుగుతుందని, స్కూల్ బిల్డింగ్ లో డీఈఓ కార్యాలయం నిర్వహణ వల్ల భద్రతాలోపాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏది ఏమైనప్పటికీ నిజాలు తెలవడానికి క్రింది స్థాయి సిబ్బంది నుండి, పై స్థాయి సిబ్బంది వరకు ఎంక్వయిరీ చేయాల్సిందిగా పోలీసులను కోరినట్టు డిఇఓ తెలిపారు. పోయిన రెండు లాప్టాప్ లు దొరుకుతాయా? దొంగలు ఎవరో తేలుతుందా? వేచి చూడాలి.

## తెలంగాణ సాయుధ పోరాటానికి స్పూర్తి చాకలి ఐలమ్మ...మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ఓదెల మండల పరిధి లోని తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలుఓదెల గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ,,పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంఘం నాయకులు రామడుగు వెంకటేష్, ఎస్సీ కుల సంఘ%శీ% అధ్యక్షులు కొండ్ర లక్ష్మణ్.మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం , రజక సంఘం నాయకులు శాతల్ల కుమార్, మచ్చర్ల కిరణ్ పైడిపల్లి రమేష్.రామడుగు బుచ్చయ్య.మడికొండ మహేష్. రామడుగు శ్రావణ్. శ్రీనివాస్. శాతల్ల రాజశేఖర్.ఎలాబోతార%శీ% శ్రవణ్. రామడుగు శ్రీనివాస్.శాతల్ల సురేష్. ఇతర సంఘాల నాయకులు రామినేని రాజేంద్రప్రసాద్. రాచర్ల రమేష్. రాచర్ల ఓదెలు. రాచర్ల సారయ్య. పసెట్ల సతీష్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# గంగపురి సమీపంలో ఇసుక లారీ బోల్తా



**ప్రజా గొంతుక న్యూస్ / మంథని/ సెప్టెంబర్ 26**

మంథని మండలంలోని గంగపురి గ్రామ సమీపంలోని రైస్ మిల్లు దగ్గర ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది.

అడవి సోమన పల్లి నుండి కరీంనగర్ కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగపురి గ్రామ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాడి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది, డ్రైవర్? మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.సమాచారం అందుకున్న స్థానికులు, తోటి లారీ డ్రైవర్లు... క్యాబిన్?లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కల్తీ టీ పొడి పట్టివేత




**కుల్కచర్ల ఎస్సై.అన్వేష్ రెడ్డి**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా విక్రయానికి తీసుకుపోతున్న కల్తీ టీ పొడితో ఉన్న యువకుడిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై.అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారము రోజువారీగా వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు బైక్ పై వెళ్తున్న ఒక వ్యక్తి దగ్గర రెండు బ్యాగులను పరిశీలించగా కల్తీ టీ పౌడర్ కనిపించాయి.ఈ వ్యక్తిని విచారించగా గండీడ్ మండల కేంద్రానికి చెందిన సురేష్ 60 కేజీల కల్తీ టీ పౌడర్ తో పట్టుబడినాడు. వెంటనే విచారించగా నగరానికి చెందిన వెంకట ప్రసాదు ఈ టీ పౌడర్ ని సరఫరా చేస్తున్నాడని తెలిపారు.వెంటనే అక్కడ కూడా తనిఖీ చేయగా రెండు క్వింటల్ల టీ పౌడర్ లభించిందని అన్నారు. ప్రభుత్వానికి విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా రసాయనాలు తయారు చేస్తే ప్రజల ఆరోగ్యానికి హానికరం జరుగుతుందని హెచ్చరించారు. వెంటనే ఇద్దరి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ ఎస్సై.అన్వేష్ రెడ్డి అన్నారు.

# భూంపల్లి గ్రామంలో పోరాటాల పొద్దుపొడుపు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ప్రజా గొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. (కరుణాకర్). సెప్టెంబర్ 26.24.**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్, భూంపల్లి గ్రామంలో పోరాటాల పొద్దుపొడుపు సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ తెగువకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని రజక సంఘ సభ్యులు అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న దొరల దేశం రజాకార్లను గడగడ లాడించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు కొనసాగించాలని అప్పుడు నిజం నవాబుకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కొట్లాడుతున్నారు అయితే ఐలమ్మ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టులు ఇంకిత రెట్టించిన ఉత్సవంతో ఎర్రజెండాలు పట్టుకొని రజాకార్లతో పోరాటానికి దిగుతుండగా ఈ సమయంలో తన ఇంటినే సాయుధ పోరాటానికి కార్యాలయంగా చేసింది పాలకుర్తి దొర గడి మీద దాడి చేసి ధాన్యాన్ని 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారు చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే సాగిన సాయుధ పోరాటంలో వేలాదిమంది అమరులయ్యారు ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



**జిల్లా చైల్డ్ హెల్త్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్**

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిశుభ్రమైన ఆహారాన్ని, త్రాగునీటినే స్వీకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైల్డ్ హెల్త్, ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ నాయక్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ సాయి కళ్యాణ్ తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని వంటగది, విద్యార్థుల డార్మెట్రీస్, టాయిలెట్స్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతోటి, విద్యార్థుల తోటి మాట్లాడి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే సంబంధిత ఏఎన్ఎం ను సంప్రదించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి

## :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 26: వచ్చే నెల 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. కోరారు.గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ దివాకర టి . ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో వయో వృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామని, వృద్ధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రాండ్ పేరెంట్స్ డే, వాక్ థాన్ కార్యక్రమాల్లో వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, ఇన్చార్జి శిరీష, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి::



పూల మాలలు వేసి, నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 26: భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి ఆడది అబల కాదు, సబల అని నిరూపించిన వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలనీ, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని, సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ గారని అన్నారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా, నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, బిసి సంఘ నాయకులు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ



**జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**

వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నెలకొల్పనున్నన్నట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభిరాష్ట్ర ప్రభుత్వ సూచనలు, నియమ నిబంధనల మేరకు వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నెలకొల్పనున్నన్నట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ సమావేశమై జిల్లాలో ఎన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేయాలి, వాటిలో ఏ ఏ ప్రాంతాలను కలపాలి అనేది కమిటీలో చర్చించారు. వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు కలిపి ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఆత్మకూరు, అమర్చింత కలిపి రెండో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మున్సిపల్ ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలు, లే అవుట్ లు ఎక్కువగా ఏర్పడి అభివృద్ధి చెందనున్న రెవెన్యూ గ్రామాలను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కలపనున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, డి.ఎల్.పి. ఒ తదితరులు పాల్గొన్నారు.

# టీవి5 రిపోర్టర్ బండి రవిని పరామర్శించిన "వివిధ పార్టీ నాయకులు"



బండి రవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన 14వ డివిజన్ వివిధ పార్టీ నాయకులు

వరంగల్, సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన సీనియర్ రిపోర్టర్ (%ఎ%5) బండి రవి తండ్రి బండి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం 14వ డివిజన్ కు చెందిన ఎన్టీఆర్ నగర్, ఎస్ఆర్ నగర్, సుందరయ్య నగర్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు బండి రవి తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బండి రవిని పరామర్శించిన వారిలో వివిధ పార్టీల నాయకులు ముదుసు నరసింహ, కేతిరి రాజశేఖర్, ఈర్ల రాజేందర్, నవతెలంగాణ రిపోర్టర్ కిరణ్, కొత్తకొండ రాజు, పసులాది మల్లయ్య, అంకేశ్వరపు సతీష్ తదితరులు ఉన్నారు.

# పర్ణశాల రామయ్యకు పునర్వసు కల్యాణం



**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని పర్ణశాల రామయ్యకు ఆలయ అర్చకులు గురువారం పునర్వసు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి కల్యాణం ప్రారంభం, ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహావాచనం యాత్రధారణ కంకణ ధారణ యజ్ఞోపవీత ధారణ, స్వామివారి ప్రవర్లు మహా సంకల్పం మంగళాష్టకాలు మధుపర్కాలు జిలకర బెల్లం మాంగల్య పూజ మాంగల్య ధారణ వేద ఆశీర్వచనం మంగళ హారతి విశేష ప్రసాద నివేదన భక్తులకు సమర్పణ, ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, అర్చకులు భార్గవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు

## ఉపాధి కరువు.. నాలుగు సంవత్సరాలయినా

# దారి చూపరు ఎవ్వరూ..!

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ముందు ఉన్న వీధి వ్యాపారస్తుల డబ్బాలను రోడ్డు విస్తరణలో భాగంగా మళ్లీ అక్కడే మూడు నెలల తర్వాత డబ్బాలను వేయిస్తామని చెప్పి దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం తొలగించారు. దీంతో ఫుట్ పాత్ వ్యాపారులు రోడ్డున పడ్డారు. వారికి నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఎలాంటి ప్రత్యామ్నాయం మార్గం చూపకపోవడంతో దిక్కు తోచని పరిస్థితిలో పడ్డారు. రోజూ పనిచేసుకుంటే తప్ప పూట గడవని పరిస్థితిలో రోజులను వెళ్లదీస్తున్నారు. ఈ క్రమంలో పుర అధికారులను, నేతలను పలుమార్లు కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. అయినా ఫలితం లేకుండా పోయింది. దీంతో స్థానిక ఎమ్మెల్యేను ఎంపీ ఎలక్షన్స్ ముందు కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన 2 నెలల తర్వాత ప్రత్యామ్నాయం చూదమన్నప్పటికి ఇప్పటివరకు ఎలాంటి చర్చలు కానీ పరిష్కారం మార్గం కానీ చూపలేదని. దీంతో ఫుట్ పాత్ వ్యాపారులు బుధవారం డబ్బా వేసుకోగా పుర అధికారులు నిర్ద్యాక్ష్ణంగా డబ్బాను తొలగించారు. బాధితులు ఎంతవేడుకున్న కనికరం చూపలేదు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఉపాధి మార్గానికి ప్రత్యామ్నాయం చూపాలని బాధితులు కోరుతున్నారు.

# ఘనంగా 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



15 వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు, ఎలిమినేట్ అభినయ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ నందు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. అభినయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, కొప్పుల వేనారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎలగందులసాయి నేత, రాహుల్ సుంకర శెట్టి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# వీరవనీత. చాకలి ఐలమ్మ.

**రజాకార్లనుండి విముక్తి కల్పించిన. మహిళా మణి**
**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 26. 24.**





బాంచెన్ నీ కాల్మొక్తా అన్న జనంతో బందూక్ చేతబట్టించింది. వెట్టిచాకిరి చేసేవారు అలగా జనం కాదు, లిసహస్ర వృత్తులు చేసే సకలజనం, అని చాటి చెప్పిన తల్లి..
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజాం నియంతృత్వ,రాచరికంతో నిరంకుశంగా పాలించిన రజకర్లను ఎదిరించిన ధీరవణిత అయిన తల్లి చాకలి ఐలమ్మ ను స్మరించుకుంటూ ఇవే మా వినమ్రపూర్వక లిజన్మదిన శుభాకాంక్షలు.

# పాతపెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించండి

**కే.యం.చంద్రకాంత్ టి.యస్.సి.పి యస్.ఈ.యు. ప్రధాన కార్యదర్శి మహబూబ్ నగర్ జిల్లా**
**ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 26**



పెన్షన్ అక్రోష్ మార్చ్ లో భాగంగా టి యస్ సి పి యస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ గారి పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల తహసీల్దార్ గారికి సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాథపెన్షన్ పునరుద్ధరించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాల్సిందిగా గండీడ్ మండల తహశిల్దార్ గారికి వినతి పత్రం ఇస్తూ ఈ సందర్భంగా టి యస్ సి పి యస్ ఈ యు జిల్లా ప్రధానకార్యదర్శి కె ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం తీసుకురావడం జరిగింది. లిఅయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గత రెండు దశాబ్దాలు గా ఈ సిపిఎస్ /ఎన్ పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని అనేక పోరాటాలు చేయడం జరిగింది. ఈ నూతన పెన్షన్ విధానంలో మార్పుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే యు పి ఎస్(యునైటిల్డ్ పెన్షన్ సిస్టమ్) అనేటటువంటి కొత్త విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఇది ఉద్యోగులకు ఏమాత్రం లాభదాయకంగా లేదు. కావున తక్షణమే ఈ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్)పునరుద్ధరణ చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో, గండీడ్ మండల టి ఎస్ సి పి ఎస్ ఈ యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, టీ పి ఆర్ టి యు అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, యు టి ఎఫ్ అధ్యక్షులు ఘంటా శ్రీనివాస్, పి ఆర్ టీ యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండయ్య మోహన్ రెడ్డి, కృష్ణయ్య, తిరుపతి రెడ్డి, శంకర్, శ్రీకాంత్, సంజీవరెడ్డి మరియు అన్ని సంఘాల సిపిఎస్ జిపిఎఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు

## స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొనాలి, పరిసరాలు పరిశుభ్రత

# పెట్టుకోవాలి:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు సెప్టెంబర్ 26: స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం ములుగు మండలంలోని, మల్లంపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద నిర్వ హించిన ఇండోర్ గేమ్స్ చెస్, క్యారమ్స్ పోటీలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు. అంతకుముందు మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలం ను, అనంతరం జంగాలపల్లిలోని మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఉన్న షెడ్ లను ఉపయోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. రోడ్డు మీద పేదవారు చిన్న, చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మిచుటకు ఎన్ని షేడ్స్ అవసరం ఉన్నావో ప్రతిపాదనలు సమ ర్పించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, మార్కెట్ పశువుల సంత స్థలంలలో మొర్రం వేయించి చదును చేసి, చుట్టూ ఫెన్స్ కొట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ రాజి, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ షర్ఫున్నీషా, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సినీ యాక్టర్ ప్రకాష్ రాజ్ తిరుమల లడ్డు పై చేసిన అణిచిత పోస్ట్ కి వ్యతిరేకంగా

**ఫిలిమ్ ఛాంబర్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా, ప్రకాష్ రాజ్ దిష్టి బొమ్మ దహనం**
**"మా" మూవీ అసోసియేషన్ నుండి ప్రకాష్ రాజ్ ని వెంటనే శాశ్వతంగా తొలగించాలి.**
**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్**
**ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో**




తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు లో జరిగిన కల్తీ నెయ్యి విషయంలో జరుగుతున్న వివాదం నేపథ్యం లో హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా ప్రకాశ్ రాజ్ అనుచితంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఈరోజు ఫిల్మ్ ఛాంబర్ "మా" మూవీ అసోసియేషన్ ముందు భారతీయ జనతాయువమోర్చా అధ్యర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యకుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ గతంలో చాలా సార్లు హిందూ దేవుళ్లపైన, ఆచారాలపైన చాలా సార్లు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రకాశరాజ్ ఈ సారి కూడా అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డూ విషయం లో జరుగుతున్న కల్తీ పైన విచారం వ్యక్తం చేయకపోగా వ్యంగంగా పోస్ట్ చేయడం సిగ్గుచేటు అని పేర్కొనడం జరిగింది. లౌకిక వాదిగా మేధావిగా తనని తాను సమాజానికి పరిచయం చేసుకుంటున్న ప్రకాష్ రాజు కేవలం హిందూ ధర్మం పైన మరియు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలా ప్రవర్తించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తను తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి అని తెలియజేస్తూ, ఆ వెంకటేశ్వరస్వామి తనకి మంచి బుద్ధిని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుతూ , "మా" అసోసియేషన్ లో తన సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో తన షూటింగ్ లు మరియు సినిమాలను అడ్డుకుంటాం అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉప అధ్యక్షులు మహేష్, రాష్ట్ర నాయకులు ప్రవీణ్, సుధీంద్ర శర్మ, అవినాష్, చక్రి, అరుణ్, గోవర్ధన్ రెడ్డి, శరత్,ప్రశాంత్ , శ్రీనాథ్ , మధుసూదన్ రెడ్డి, గణేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మకు ఘన నివాళులు**

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు .గురువారం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి గురించి తెలిపారు.ఈ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, జంగిటి నరేష్ ,వేముల వెంకట్ గౌడ్, ఆగయ్య ,నల్ల మహేందర్, నర్ర మహేందర్రెడ్డి ,ఆముదాల మల్లారెడ్డి, దిడిగా రమేష్, నీల రమేష్ ,ఎద్దు హరీష్ ,పెనువెల్లి వెంకటేష్ , చేవుల రాజేశం, సోషల్ మీడియా కేకేఆర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబాని పరామర్శ

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి తండ్రి బొమ్మెర్ల నరసయ్య మృతి చెందడంతో వారి దశదినకర్మ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని పరామర్శించి, వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల మాజీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి ఓ బి సి జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ , ఎండి గౌస్, మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ , గంధ మల్ల కృష్ణయ్య, మినలాపురం సిద్ధులు ,సందెల రాములు, అల్వాల రమేష్, లక్కర్స్ వెంకటేశం,గుంటుపల్లి హరి, ఎండి యాకూబ్, గంధ మల్ల జంపయ్య, నీల మల్లేశం, పెంటయ్య,అభి, అబ్బ సాయిలు, అల్వాల బిక్షపతి, బుర్ర సత్తయ్య, కనకరాజు, ఎండి షాబుద్దీన్, కర్రే లక్ష్మయ్య, , తదితరులు పాల్గొన్నారు.

